

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com




హైదరాబాద్ | మంగళవారం 20-7-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 288 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ఇదేం మానసిక సమస్య: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జులై 19:ఆదివాసీలు, రైతు బిడ్డలు, మహిళలు, దళితులు .. కేంద్ర మంత్రులయ్యారని, అయితే వారి పరిచయాన్ని అడ్డుకోవడం శోచనీయమని ప్రధాని మోదీ అన్నారు. ఇవాళ రాజ్యసభలో ఆయన మాట్లాడారు. రైడు బిడ్డల్ని సభలో పరిచయం చేసే శుభసందర్భం ఇదని, కానీ కొందరు సభ్యులు దాన్ని అవహేళ చేస్తున్నట్లు ప్రధాని ఆరోపించారు. కొత్త మంత్రులను సభకు మోదీ పరిచయం చేస్తున్న వేళ.. విపక్ష సభ్యులు గందరగోళం సృష్టించారు. అరుపులు, కేకలు, నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు, ఎస్సీ వర్గానికి చెందినవాళ్లు, ఆదివాసీలు మంత్రులయ్యారని మోదీ అన్నారు. అణగారిని వర్గానికి పెద్దపీట వేస్తుంటే, కొందరు సహించడంలేదన్నారు. ఇదేం రకమైన మానసిక సమస్యో అర్థం కావడం లేదన్నారు. దళితుల వైభవాన్ని ఎందుకు విపక్ష సభ్యులు పట్టించుకోవడం లేదని అన్నారు. తొలిసారి సభలో ఇలాంటి వ్యతిరేకత వ్యక్తం అవుతున్నదని ఆయన తెలిపారు. కొత్త మంత్రులను పరిచేయం చేసే అవకాశం కల్పించినందుకు ఆయన సభకు కృతజ్ఞతలు చెప్పారు.

# బ్యాంకింగ్, ఆర్థిక సేవల పెట్టుబడులకు కేరాఫ్ హైదరాబాద్ : మంత్రి కేటీఆర్



హైదరాబాద్ , జులై 19:బ్యాంకింగ్, ఆర్థిక సేవల పెట్టుబడులకు హైదరాబాద్ నగరం కేంద్రంగా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. రాయదుర్గంలో గోల్డ్‌మ్యాన్ సాచ్స్ కార్యాలయాన్ని మంత్రి కేటీఆర్ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. గత కొన్నేండ్ల నుంచి పలు మల్టీనేషనల్ బ్యాంకులను ఆకర్షించిందన్నారు. ఈ ఏడాదికి సంబంధించి అతి పెద్ద కంపెనీల పెట్టుబడుల జాబితాలో గోల్డ్‌మ్యాన్ సాచ్స్ కంపెనీ చేరడం సంతోషంగా ఉందన్నారు. బ్యాంకింగ్, ఆర్థిక, బీమా రంగాల్లో హైదరాబాద్ నగరం వేగంగా వృద్ధి చెందుతోందన్నారు. గడిచిన కొన్నేళ్లలో ప్రతిష్టాత్మక కంపెనీలు పెట్టుబడులు పెట్టాయి. ఈ రంగాల్లో లక్ష 80 వేల మంది కేవలం హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఈ రంగాల్లో భాగ్యనగరానికి ఉన్న అనుకూలతలే ఇందుకు ఉదాహరణ అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఐఎన్‌బీ, ఐఐఎం బెంగళూరు సహకారంతో దేశ వ్యాప్తంగా పది వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను రూపొందించాలన్న గోల్డ్‌మ్యాన్ సాచ్స్ సంస్థ లక్ష్యాన్ని అభినందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్‌లోని వీ-హబ్‌తో కలిసి పని చేయాలని కోరుతున్నాను. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, బ్లాక్ చైన్ సాంకేతికతల్లో రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోంది. ఆర్థిక రంగంలో మరిన్ని ఆవిష్కరణల రూపకల్పనకు టీ-హబ్ దోహదపడుతుందని ఆశిస్తున్నాం అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ కంపెనీలో ప్రస్తుతం 250 మంది ఉద్యోగులు ఉన్నారు. 2021 చివరి నాటికి 800 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. 2023 నాటికి 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కంపెనీ ప్రతినిధి గుంజన్ సమతాని తెలిపారు.

# బోనాల ఉత్సవాలకు రూ. 15 కోట్లు విడుదల : మంత్రి తలసాని



హైదరాబాద్ , జులై 19: ఆషాడ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ ఆలయాలకు ప్రభుత్వం రూ. 15 కోట్లు విడుదల చేసినట్లు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం సికింద్రాబాద్ శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి మంజూరు చేసిన రూ. 15 లక్షల చెక్కును సోమవారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 25న సికింద్రాబాద్ బోనాల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్‌లోని మిగిలిన ఆలయాలకు రేపు ఉదయం శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆర్థిక సాయాన్ని అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెగాసస్ హ్యాకింగ్.. నివేదికను ఖండించిన కేంద్ర ఐటీశాఖ మంత్రి

న్యూఢిల్లీ, జులై 19: కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్.. పెగాసస్ హ్యాకింగ్ నివేదికపై ఇవాళ లోక్‌సభలో స్పందించారు. విపక్ష నేతలు, జర్నలిస్టులతో పాటు ఇతరులపై ఇజ్రాయిల్‌కు చెందిన స్పైవేర్ పెగాసస్‌తో హ్యాకింగ్ జరిగినట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభకావడానికి ఒక రోజు ముందు ఆ నివేదిక బయటకు రావడం యాదృచ్చికం ఏమీకాదన్నారు. పెగాసస్




హ్యాకింగ్ సంచలనాత్మక కథనం వెనుక ఎటువంటి ఆధారం లేదన్నారు. అక్రమరీతిలో నిఘా జరగడం అసాధ్యమని మంత్రి తెలిపారు. గతంలోనూ వాట్సాప్‌లో పెగాసస్ స్పైవేర్‌తో హ్యాకింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి, ఆ ఆరోపణల్లో ఆధారాలు లేవని, అన్ని పార్టీలు వాటిని ఖండించినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్యాన్ని, అతిపెద్ద వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకే ఇవాళ పత్రికల్లో ఫోన్ల హ్యాకింగ్ కథనాలు వచ్చినట్లు ఆయన ఆరోపించారు.

సుమారు 50వేల మంది ఫోన్ నెంబర్లను డేటాబేస్‌లో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నా.. దాంట్లో వాస్తవం లేదని మంత్రి చెప్పారు. ఒకవేళ డేటా బేస్‌లో ఫోన్ నెంబర్లు ఉన్నా.. పెగాసస్ వల్ల డివైస్ ఇన్‌ఫెక్ట్ అయ్యిందో లేదో స్పష్టంగా తెలియదన్నారు. డేటాబేస్‌లో నెంబర్ ఉన్నంత మాత్రాన అది స్నూపింగ్ కిందకురాదన్నారు.

## చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ పొందుక సినిమా రంగము-
ధ్యేయములగల కథల తోడ దీక్షమతియై-
దొయుని తన నటనముతో
శ్రేయో మయుడై నిలచె "నసీరుద్దీన్ షా" !!

( జులై 20 నటుడు నసీరుద్దీన్ పుట్టినరోజు...)

-రాధశ్రీ

సెల్: 9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

# తెలంగాణలో ఇవాళ, రేపు భారీ వర్షాలు

హైదరాబాద్ , జులై 19: తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని జలాశయాలు నిండుకుండలా తొణికిసలాడుతున్నాయి. రాగల మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇవాళ, రేపు ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

ఉత్తర, దక్షిణ భారత ప్రాంతాల మధ్య ఉపరితల ద్రోణి బలహీనపడింది. తూర్పు, పశ్చిమ భారత ప్రాంతాల మధ్య 5.8 కి.మీ. ఎత్తున ద్రోణి ఏర్పడింది. ఈ క్రమంలో ఈ నెల 23న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.

తెలంగాణ స్టేట్ ప్లానింగ్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రకారం.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో 10.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. నారాయణపేట జిల్లాలోని మరికల్‌లో అత్యధికంగా 70.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక జులై 1 నుంచి 19వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 402 మి.మీ. వర్షపాతం నమోదైంది.

# కొవిషీల్డ్ టీకాతో జీవితకాల రక్షణ!

లండన్, జులై 19: భారత్‌లో కొవిషీల్డ్‌గా వ్యవహరించే ఆక్స్‌ఫర్డ్-ఆస్ట్రాజెనెకా కొవిడ్-19 వ్యాక్సిన్‌తో వైరస్ నుంచి జీవితకాలం పూర్తి రక్షణ లభిస్తుందని తాజా అధ్యయనం వెల్లడించింది. వైరస్‌ను నిరోధించే యాంటీబాడీలను తగినంత అభివృద్ధి చేయడంతో పాటు నూతన వేరియంట్లను సైతం వెంటాడి చంపేలా శరీరంలో శిక్షణా శిబిరాలను సృష్టిస్తుందని ఈ అధ్యయనం తెలిపింది. యాంటీబాడీలు అంతరించినా కీలక టీసెల్స్‌ను శరీరం తయారుచేస్తుందని, ఇది జీవితకాలం సాగుతుందని జర్నల్ నేచర్‌లో ప్రచురితమైన కథనంలో ఆక్స్‌ఫర్డ్ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

ఆక్స్‌ఫర్డ్, జేఅండ్‌జే వంటి అడెనోవైరస్ వ్యాక్సిన్లు టీసెల్స్‌ను కాపాడే కీలక ఫీచర్‌ను కలిగిఉన్న సంగతి తెలిసిందే. ఆక్స్‌ఫర్డ్ టీకా తీసుకున్న వ్యక్తి శరీరంలోని శిక్షణా శిబిరాల నుంచి తయారయ్యే టీసెల్స్ అత్యధిక ఫిట్‌నెస్ కలిగిఉంటాయని వెల్లడైనట్టు స్విట్జర్లాండ్‌లోని కంటోనల్ దవాఖానకు చెందిన పరిశోధకులు బుర్ఖద్ లుడెవిగ్ తెలిపారు. కాగా ఫైజర్, మోడెర్నా వంటి ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లతో పోలిస్తే ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్ టీసెల్స్‌ను ప్రేరేపించడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని గతంలోనూ పలు అధ్యయనాలు వెల్లడించాయి.

# కుండపోత వానలు.. 50 రహదారుల మూసివేత

షిమ్లా, జులై 19: హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి జిల్లాలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. నదులు ఉప్పొంగుతుండగా.. కొండచరియలు విరిగిపడుతున్నాయి. చండీగఢ్ ? మనాలి జాతీయ రహదారిపై ఏడో మైలురాయి వద్ద రహదారిపై భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఓ వాహనం సైతం దెబ్బతిన్నది. దీంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు. అలాగే ప్రత్యామ్నాయ కమాండ్ బజౌర్ రహదారితో పాటు జిల్లావ్యాప్తంగా 50 రోడ్లు మూతపడ్డాయి. సర్కాఘాట్-ధరంపూర్ ఎన్‌హెచ్‌పై వాహనాల కదలికలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా నదులు, కాలువలు ఉప్పొంగడంతో తీర ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని అధికారులు ఆదేశించారు. రహదారుల మూసివేత మండి డీఎం ధ్రువీకరించారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. వర్షాల కారణంగా పనులకు ఆటంకం కలుగుతుందన్నారు. ఇదిలా ఉండగా జిల్లా పరిధిలో చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో పాలంపూర్-సుజన్పూర్ రహదారి మూసివేశారు. మరోవైపు, బియాస్ వంతెన సమీపంలో కొండచరియలు పడిపోవడంతో డెహ్రా-హోషియార్‌పూర్ (ఎన్‌హెచ్-503) మూతపడింది. గత రెండు మూడు గంటలుగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. పాలంపూర్‌లో కుండపోత వర్షాలతో పాలంపూర్ ? ధర్మశాల మార్గంలో వాహనాలు నిలిపివేగా.. ఉదయం 4 గంటల నుంచి ట్రాఫిక్ ప్రభావితమైంది.

# అదుపుతప్పి టీ కొట్టులోకి దూసుకెళ్లిన బస్సు.. ముగ్గురు దుర్మరణం..!

లక్నో, జులై 19: అతివేగంగా వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఓ టీ స్టాల్‌లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో టీ కొట్టులో ఉన్న ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని షహనాజ్‌పూర్‌లో ఆదివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం షహనాజ్‌పూర్‌లో ఢిల్లీ-లక్నో హైవేపై వేగంగా వెళున్న ఓ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న టీస్టాల్‌పైకి దూసుకెళ్లింది.

దాంతో టీస్టాల్‌లోని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. బస్సులో ఉన్న వారితో కలిపి మొత్తం ఆరుగురికి తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మృతుల్లో అలీ అనే వ్యక్తి గర్భిణి అయిన తన భార్యను ఆస్పత్రిలో చేర్పించడానికి, వేద్‌పాల్ అనారోగ్యంతో ఉన్న బంధువును పరామర్శించటానికి వచ్చి ఆస్పత్రి పక్కనే ఉన్న టీస్టాల్‌లో టీ తాగుతూ ప్రమాదంలో మృతిచెందారు.

# మహంకాళి అమ్మవారి చీరె తయారీని ప్రారంభించిన మంత్రి తలసాని



హైదరాబాద్ , జులై 19:: ఆషాడ బోనాల ఉత్సవాల సందర్భంగా యేటా సికింద్రాబాద్ శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టుచీర సమర్పించడం ఆనవాయితీ. ఈ నెల 25న బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి సమర్పించేందుకు చేపట్టిన చీరె తయారీని సోమవారం అమ్మవారి ఆలయంలో రాష్ట్ర పశు సంవర్థక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పద్మశాలి సంఘం ప్రతినిధులతో కలిసి శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 మంది చేనేత కార్మికులు ఎంతో నిష్టతో శ్రమించి చీరెను తయారు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి, కార్పొరేటర్ సుచిత్ర, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు జయరాజ్, రచ్చ నాగరాజు, నాగమూర్తి, హరి తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకంపై ఎన్నారైల హర్షం

హైదరాబాద్ , జులై 19: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత సాధికారత పథకానికి సీఎం కేసీఆర్ 'దళిత బంధు' అని నామకరణం చేసిన విషయం తెలిసిందేనని ఎన్నారై టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం తెలిపారు. రూ.1200 కోట్లతో దళిత బంధు పథకం ప్రారంభంకానుందని ఇటీవల జరిగిన అఖిల పక్ష సమావేశంలో సీఎం కేసీఆర్ తెలిపారన్నారు. మొదటి దశలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 100 కుటుంబాల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 11,900 కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తారని అనిల్ తెలిపారు. దళితుల సాధికారత కోసం తెచ్చిన తెలంగాణ దళిత బంధు పథకాన్ని ఎన్నారైలంతా హర్షిస్తున్నారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ మాత్రమేనని అనిల్ కూర్మాచలం తెలిపారు. నాడు హుజురాబాద్ లో రైతు బంధు పథకం ప్రారంభించినప్పుడు ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొన్నానని, అలాగే తెలంగాణ దళిత బంధు పథకం ప్రారంభానికి కూడా హాజరవుతానని తెలిపారు.


## తెలంగాణ రచయితల సంఘం జంటనగరాలు
## తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం







సంయుక్త ఆధ్వర్యంలో

**గజవెల్లి దశరథరామయ్య గారి అక్షర గుళికలు**

గేయ కవితా సంపుటి

**ఆవిష్కరణ సభ**

తేది : 20-7-2021 సా॥ 5 గం॥లకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం TPSK షోయబ్‌హాల్

అధ్యక్షులు : శ్రీ కందుకూరి శ్రీరాములు
అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు

ముఖ్య అతిథి : డా॥ నందిని సిధారెడ్డి
తొలి పూర్వ అధ్యక్షులు,తెలంగాణ సాహిత్య అకాడమీ

అంకితం : శ్రీ అశ్వాపురం వేణుమాధవ్
అధ్యక్షులు, తెలంగాణ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం

విశిష్ట అతిథి : శ్రీ బైసదేవదాస్
సంపాదకులు, నేటినిజం

ఆత్మీయ అతిథులు : శ్రీ ఆనందాచారి
ప్రధానకార్యదర్శి, తెలంగాణ సాహితీ

శ్రీ భూపతి వెంకటేశ్వర్లు
సంపాదకులు,మోదుగుపూలు

శ్రీ తంగిరాల చక్రవర్తి
ఉపాధ్యక్షులు, తెలంగాణ సాహితీ

డా॥ బెల్లంకొండ సంపత్ కుమార్
ప్రధాన కార్యదర్శి, తె.ర.సం. జంటనగరాలు

శ్రీ పొత్తూరు సుబ్బారావు
సంపాదకులు, సాహితీ కిరణం

**కవి సమ్మేళనం**

శ్రీ కందాళై రాఘవాచార్య | శ్రీ మోహనకృష్ణ | శ్రీ జె.వి. రావు
శ్రీ వేణుశ్రీ | డా॥ సి.హెచ్. సీతాలక్ష్మి | శ్రీ కనకా చారి
శ్రీ రఘువీర్ ప్రతాప్ | డా॥ సరోజ వింజామర | శ్రీ నక్క హరికృష్ణ
శ్రీ పెద్దూరి వెంకటదాసు | శ్రీ మార్గం కృష్ణమూర్తి

వందన సమర్పణ : కృష్ణమూర్తి సాలార్‌జంగ్ మ్యూజియం, ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ

# టోక్యో ఒలంపిక్ క్రీడల్లో భారత జెండా రెపరెపలాడాలి..!

## (23 జూలై 2021న 'టోక్యో ఒలంపిక్ క్రీడలు' ప్రారంభం కాబోతున్న వేళ)

కోవిడ్-19 ప్రభంజనంతో 2020లో జరుగనున్న టోక్యో ఒలంపిక్స్ నిర్వహణ ప్రశ్నార్థకమైంది. పలు అనుమానాల నడుమ ఏడాది తరువాత క్రీడాకారులకు, క్రీడాభిమానులకు, సామాన్య జనులకు క్రీడా విందును వడ్డించనున్నాయి. 139 కోట్ల భారతీయుల ఒలంపిక్ పతకాల స్వప్నాల్ని టోక్యో-2020/2021 క్రీడా మైదానంలో భారత అథ్లెట్లు సాకారం చేస్తారని ఎదురుచూస్తున్నారు. క్రీడాకారులు టోక్యో-2020/2021 ఒలంపిక్స్‌లో అర్హత సాధించడమే ఓ విజయంగా భావిస్తారు. భారత ఒలంపిక్ జట్టులో 120 మంది అథ్లెట్లు 18 క్రీడల్లో పాల్గొనేందుకు పయనం అవుతున్నారు. ప్రతి నాలుగేళ్ళకు ఒకసారి జరగాల్సిన 125-ఏండ్ల చరిత్ర కలిగిన ఒలంపిక్ క్రీడాసంబరాలు రెండు ప్రపంచ యుద్ధాల వల్ల 1916, 1940 మరియు 1944ల్లో మాత్రమే జరుగలేదు. 2020లో జరగాల్సిన ఒలంపిక్ క్రీడల్ని అంతర్జాతీయ ఒలంపిక్ అసోసియేషన్, జపాన్ ప్రభుత్వం వాయిదా వేయడం, తిరిగి 2021లో నిర్వహించడానికి జెండా ఊపడం సంతోషదాయకం. కోవిడ్-19 కల్లోలంతో ఒలంపిక్స్ నిర్వహణ పట్ల అనుమానాల నడుమ క్రీడాకారులకు ప్రాక్టీస్ తగ్గడం, ఫిట్‌నెస్ లోపించడంతో పాటు మానసికంగా బలహీనపడ్డారనేది వాస్తవం. రెజ్లింగ్, బాక్సింగ్ లాంటి జట్టుగా ఆడాల్సిన ఆటల్లో క్రీడాకారుల ప్రాక్టీస్‌కు ఆటగాళ్ల మధ్య కరోనా అడ్డు గోడలు నిలిచాయి. భారత్ లాంటి పలు దేశాల క్రీడాకారులకు ఒలంపిక్ కమిటీ పలు నిబంధనలు విధించింది. మన జట్టు సభ్యులకు (క్రీడాకారులు, కోచ్‌లు, సపోర్టింగ్ స్టాఫ్) టోక్యో పయనానికి 96 మరియు 72 గంటల ముందు కోవిడ్-19 పరీక్షలు నిర్వహిస్తారు. టోక్యో చేరిన తరువాత 3 రోజులు ఇతర దేశాల జట్లతో కలువడానికి వీలులేకుండా బయోబబుల్ ఏర్పాటు చేస్తారు. కరోనా నిబంధనలతో కొందరు భారత క్రీడాకారులు ఇతర దేశాల్లో తమ ప్రాక్టీస్‌ను కొనసాగించారు. రెజ్లర్స్ చోప్రా (యూరోప్), బజరంగ్ పునియా (రష్యా), వినేష్ పోగట్ (హంగేరి), వేయిట్ లిఫ్టర్ మీరాభాయ్ చాను (యుయస్)లు ఆయాదేశాల నుంచి నేరుగా టోక్యో చేరనున్నారు. అధిక పతకాల ఆశలు కలిగిన భారత షూటింగ్ జట్టు క్రోషియా నుంచి మరియు 9 మంది బాక్సర్స్ జట్టు ఇటలీ నుంచి టోక్యో చేరుతున్నారు.

భారత జట్టులో తొలిసారి 'ఫెన్సింగ్' క్రీడా జట్టు, మహిళా సేయిలర్, మహిళా స్విమ్మర్ పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు. కేంద్ర ప్రభుత్వ క్రీడామంత్రిత్వశాఖ ఒలంపిక్ క్రీడల జట్ల తయారీకి 18 జాతీయ క్రీడా ఫెడరేషన్లకు 1,169 కోట్లు ఖర్చు చేసింది. గత శతాబ్దకాలానికి పైగా నిర్వహించిన 24 ఒలంపిక్ క్రీడల్లో 139 కోట్ల జనాభా కలిగిన భారతదేశం గెలిచిన పతకాలు 28 మాత్రమే. గత రియో-2016 ఒలంపిక్స్‌లో షట్లర్ సింధూ సిల్వర్, రెజ్లర్ సాక్షి మాలిక్ బ్రాంజ్ మెడల్ మాత్రమే సాధించారు. భారత ఒలంపిక్ జట్టులో 15 మంది షూటర్స్, 09 మంది బాక్సర్స్, ప్రపంచ స్థాయి క్రీడాకారులు వినేష్ పోగట్ (రెజ్లింగ్), దీపికా కుమారి (ఆర్చరీ), అమిత్ పంగల్ (బాక్సింగ్), యశ్విని సింగ్ మరియు అభిషేక్ వర్మ (10యం ఏయిర్ పిస్టల్), ఎలవేనిల్ వలరివన్ (10యం ఏయిర్ రైఫిల్), సజన్ ప్రకాష్ (స్విమ్మింగ్)ల నుంచి దేశ ప్రజలు ఉత్తమ ఫలితాలను/పతకాలను ఆశిస్తున్నారు. నాలుగోసారి ఒలంపిక్‌లో పాల్గొంటున్న శరత్ కమల్, సీమా పునియా, సానియా మిర్జా అనుభవం పతకాలుగా మారాలని కోరుకుంటున్నారు. ఈ ఒలంపిక్ జట్టులో అధిక వయస్సుగల 45 ఏండ్ల షూటర్ మీరాజ్ ఖాన్ నుంచి చిన్న వయస్సుగల 18 ఏండ్ల షూటర్ దివ్యాన్ష్ సింగ్ కూడా ఉండడం విశేషం. మనకు పతకాలు గెలవాల్సిన క్రీడాకారుల్లో సూపర్ షట్లర్ పి. వి. సింధూ, నీరజ్ చోప్రా (జావలిన్ త్రో), భజరంగ్ పునియా (రెజ్లింగ్), సాయికోమ్ మీరాబాయ్ చాను (వేయిట్ లిఫ్టింగ్), మనూ బాకర్ (షూటింగ్), పూజా రాణి (బాక్సింగ్), ఫవుద్ మిర్జా (ఎక్వెస్ట్రియన్), భవాణి దేవి (ఫెన్సింగ్), శ్రీశంకర్ (లాంగ్ జంప్), ప్రణతి నాయక్ (పోల్ వాల్ట్) లాంటి అగ్రశ్రేణి క్రీడాకారులు ఉండడంతో టోక్యో-2020/2021లో పతకాల పంట పండవచ్చని ఆశతో ఉన్నాం.

2008 బీజింగ్ ఒలంపిక్స్ పతకాల జాబితాలో 51న స్థానం, 2012 లండన్ క్రీడల్లో 55వ స్థానం, 2016 రియో ఒలంపిక్స్‌లో 67వ స్థానంలో నిలిచిన భారత్ పతకాల పట్టికలో ఈ ఏడాది ఏ స్థానంలో నిలుస్తుందో చూడాలి. తెలంగాణ రాష్ట్రమంత జనాభా, సైజ్ కలిగిన క్యూబా, క్రోషియా దేశాలు పతకాల పట్టికలో 20 లోపు స్థానాలను చేజిక్కించుకోవడం భారత్‌కు ఇబ్బంది కలిగించే అంశంగా నిలుస్తున్నది. టోక్యో-2020/2021 ఒలంపిక్స్‌లో 206 దేశాల జట్లు పాల్గొననుండగా, గతంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం 23 జూలై 2020 నుంచి 08 ఆగష్టు 2020 వరకు జరగాల్సిన ఒలంపిక్ క్రీడలు కరోనా విపత్తుతో ఏడాది కాలం పొడిగించబడింది. ప్రస్తుతం 23 జూలై 2021న ప్రారంభమవుతున్న టోక్యో-2020/2021 ప్రపంచ క్రీడా సంబరాలు 08 ఆగష్టు 2021న ముగియనున్నాయి. భారత ఒలంపిక్ జట్టు సభ్యులతో దేశ ప్రధాని నరేంద్ర మోది వర్చువల్ వేదికగా ఒక్కొక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడుతూ క్రీడాకారులను ఉత్సాహపరచడమే కాకుండా ఒక సత్‌సాంప్రదాయం కూడా అవుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి ఆత్మీయ స్పందనలు క్రీడాకారుల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ, పతకం గెలవాలనే ప్రగాఢ వాంఛను రెట్టింపు చేస్తాయి. క్రీడల్లో గెలుపు, ఓటమి సర్వసాధారణమే అయినప్పటికీ, అతి పెద్ద ప్రజాస్వామిక భారత దేశం తరపున ఆటలో నిలిచిన క్రీడాకారులు పతకాలు తేవాలనే ప్రజల కనీస ఆశలు వమ్ము చేయకుండా టోక్యో-2020/2021 ఒలంపిక్స్‌లో అత్యుత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి పతకాలను గెలిచి ప్రశంసలు పొందాలని ఆశిస్తున్నాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ రోడ్ల మూసివేత సమస్య విషయంలో ఉపరాష్ట్రపతి చొరవ

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంత చుట్టు పక్కల కాలనీల్లో నివసిస్తున్న వేలాది మంది ప్రజలకు ఇబ్బంది మారిన కంటోన్మెంట్ రహదారుల మూసివేత సమస్యను పరిశీలించాలని ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ కు సూచించారు.

నూతనంగా సహాయమంత్రిగా నియమితులైన శ్రీ అజయ్ భట్, ఆదివారం నాడు ఢిల్లీలోని ఉపరాష్ట్రపతి నివాసంలో, వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ సమస్యను ప్రస్తావించిన శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఈ సమస్య కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా చర్యలు తీసుకుని, సమస్యను పరిష్కరించాలని సహాయమంత్రికి సూచించారు.

ఈ సమస్యకు సంబంధించి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కేంద్ర రక్షణమంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ కు రాసిన లేఖ గురించి కూడా ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు.

ఈ విషయాన్ని వెంటనే పరిశీలించి, తెలియజేస్తామని శ్రీ అజయ్ భట్ ఉపరాష్ట్రపతికి తెలిపారు.

## నందుర్ బార్ లో జరిగిన విషాద ఘటన లో ప్రాణనష్టం వాటిల్లడం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 19:మహారాష్ట్ర లోని నందుర్ బార్ లో జరిగిన ఒక ప్రమాదం లో ప్రాణనష్టం వాటిల్లడం పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటన లో గాయపడ్డ వ్యక్తులు త్వరగా కోలుకోవాలని తాను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుల దగ్గరి సంబంధికుల కు 2 లక్షల రూపాయల వంతు న, గాయపడిన వారికి 50,000 రూపాయల వంతు న పిఎమ్ఎన్ఆర్ఎఫ్ నుంచి పరిహారాన్ని ఇవ్వడం జరుగుతుందని ఆయన ప్రకటించారు.

" మహారాష్ట్ర లోని నందుర్ బార్ నుంచి ఒక విషాదకరమైన వార్త వచ్చింది. ఒక ప్రమాద ఘటన లో తమ ప్రియతముల ను కోల్పోయిన వారికి ఇదే నా సంతాపం. గాయపడిన వారు కోలుకోవాలని ఆ ఈశ్వరుడి ని ప్రార్థిస్తున్నాను. మృతుల దగ్గరి సంబంధికుల కు 2 లక్షల రూపాయల చొప్పున, గాయపడిన వారికి 50,000 రూపాయల చొప్పున పిఎమ్ఎన్ఆర్ఎఫ్ నుంచి పరిహారాన్ని ఇవ్వడం జరుగుతుంది: ప్రధాన మంత్రి ఏనిజీతీవనిటతీజీఏనీటతి " అని ఒక ట్వీట్ లో ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

## 10 మేకపోతులు.. టన్నుల కొద్దీ చేపలు.. యానాంలో ఆషాఢం సారె



హైదరాబాద్ , జులై 17:ఒకటి కాదు..రెండు కాదు ఏకంగా 10 మేకపోతులు, అబ్బురపరిచే మధురమైన 30 రకాల స్వీట్లు, కోళ్లు, చేపలు అక్కడితో ఆగలేదు. ఇంకెన్నో ఆడపిల్లకు పెట్టాల్సినవన్నీ పంపించారు. యానాంలో జరిగిన సారె హడావుడి చూసి ఆశ్చర్యపోయారు స్థానికులు. యానాంలో ఓ మోటారు సైకిల్ షోరూం యజమాని తోట రాజు కుమారుడు పవన్‌కుమార్‌కు ఇటవలే రాజమండ్రికి చెందిన వ్యాపారవేత్త బత్తుల రామకృష్ణ కుమార్తె ప్రత్యూషాదేవికి వివాహం జరిగింది. ప్రస్తుతం ఆషాడ మాసం కావడంతో కొత్తగా పెళ్లైన అమ్మాయి ఇంటి నుండి అత్తవారింటికి సారె పంపించడం గోదావరి జిల్లాల్లో ఆనవాయితీ. ఈకోవలో రాజమండ్రి నుండి యానాంకు భారీ సారె పంపించారు అమ్మాయి తల్లిదండ్రులు. వారు పంపిన సారెలో ఏకంగా 10 మేకపోతులు, 50 కోళ్లు, టన్ను చొప్పన కొరమేను,పండుగప్ప, బొచ్చే చేప,250 కిలోల బొమ్మిడాయిలు, 250 కిలోల కిరాణాతోపాటు, ఆడపిల్లలకు పెట్టాల్సిన సరంజామా మొత్తాన్ని పెద్ద ఎత్తున పంపించి అందర్ని ఆశ్చర్యపరిచారు. వియ్యంకుడి పంపిన సారెను తోట రాజు వారి బంధువులకు పంచాడు.

## రూ.163 కోట్ల విలువైన డ్రగ్స్ ను ధ్వంసం చేసిన సీఎం

న్యూఢిల్లీ, జులై 19:కోట్లు విలువైన మాదకద్రవ్యాలను అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ చేతుల మీదుగా ధ్వంసం చేశారు. గత మూడు నెలలుగా అసోం పోలీసులు రూ. 163.58 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం నాగాన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం శర్మ స్వయంగా బుల్డోజర్ నడిపి? డ్రగ్స్ ను ధ్వంసం చేశారు. అసోం యువకులు నిషేధిత మాదకద్రవ్యాలకు బలైపోతున్నారని, డ్రగ్స్ కోసం అసోంను రవాణా మార్గంగా ఉపయోగించడాన్ని తాము ఏ మాత్రం సహించోమని సీఎం హిమంత బిశ్వ స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మే 10 నుంచి జూలై 15 మధ్యకాలంలో అసోం పోలీసులు నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం ప్రకారం 874 కేసులను నమోదు చేశారని తెలిపారు.

కాగా, గత మూడు నెలలుగా అసోం పోలీసులు రూ. 163.58 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటిని శని, ఆదివారాల్లో ధింపు, గోలఘాట్, బర్హంపూర్, హజోయి, నాగాన్ ప్రాంతాల్లో ధ్వంసం చేయగా? సీఎం హిమంత పాల్గొన్నారు.

# మహమ్మారి అంశం పై పార్లమెంట్ లో అర్థవంతమైన సకారాత్మక వాదోపవాదాలు జరగాలి అని మేం కోరుకుంటున్నాం: ప్రధాన మంత్రి



న్యూఢిల్లీ, జులై 19:మిత్రులారా స్వాగతం, మరి మీరు అందరూ టీకా ను కనీసం ఒకసారి అయినా వేయించుకొని ఉండి ఉంటారు అని నేను ఆశపడుతున్నాను. అలా టీకా ను వేయించుకొని ఉన్నప్పటి కీ కూడాను కరోనా ను దృష్టి లో పెట్టుకొని రూపొందించిన నియమాల ను పాటించడం లో సహకరించండంటూ మీ అందరినీ, సభ లోని నా సహచరుల ను నేను ప్రార్థిస్తున్నాను. టీకామందు ను 'బాహువుల' కు ఇవ్వడం జరిగింది; అలా టీకా ను ఇప్పించుకొన్న వారు 'బాహుబలి' అయ్యారు. కరోనా కు వ్యతిరేకం గా పోరాడటానికి బాహుబలి గా మారేందుకు టీకా ఇప్పించుకోవడం ఒక్కటే మార్గం.

కరోనా కు వ్యతిరేకం గా జరుగుతున్న యుద్ధం లో 40 కోట్ల కు పైగా వ్యక్తులు 'బాహుబాలి' వలె మారారు. ఈ కార్యక్రమాన్ని శరవేగం గా ముందుకు తీసుకుపోవడం జరుగుతోంది. యావత్తు ప్రపంచాన్ని, మొత్తం మానవ జాతి ని మహమ్మారి తన గుప్పిట్లోకి తీసుకొంది. ఈ కారణం గా పార్లమెంటు లో ఈ అంశం పై సార్థకమైనటువంటి చర్చ జరగాలి అని మనం కోరుకుంటున్నాం. దీనికి అగ్ర ప్రాధాన్యాన్ని ఇవ్వవలసిందే. అలా చేసినప్పుడు, గౌరవనీయ ఎంపి లు అందరి వద్ద నుంచి ఆచరణీయమైన సూచనల ను మనం అందుకోగలుగుతాం. దాని వల్ల మహమ్మారి కి వ్యతిరేకం గా జరుపుతున్న పోరాటం లో అనేక కొత్త కొత్త ఆలోచన లు ముందుకు వస్తాయి. లోటుపాటు లు ఏమైనా ఉన్నప్పటి కీ వాటి ని సరిదిద్దుకోవడం సాధ్యపడుతుంది. మరి ఈ పోరు లో మనం కలసి ముందంజ వేయవచ్చును.

రేపటి సాయంత్రం వేళ లో కొంత కాలాన్ని వెచ్చించవలసింది గా సభా నాయకులు అందరినీ నేను అభ్యర్థించాను. ఇలా ఎందుకు అంటే మహమ్మారి స్థితి పై వారికి నేను ఒక సమగ్రమైన సమర్పణ ను ఇవ్వదలచుకొన్నాను. సభ లోపల, సభ వెలుపల సైతం సభా నాయకులు అందరితో చర్చించాలని నేను కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రుల తో నేను నిరంతర ప్రాతిపదిక న భేటీ అవుతూ వచ్చాను. వేరు వేరు వేదికల లో వాదన లు చోటు చేసుకొంటున్నాయి. సభ లో చర్చ తో పాటు, సభా నాయకుల తో ఒక చర్చ అంటూ జరగడం సౌకర్యవంతం గా ఉంటుంది. ఈ సమావేశాలు ప్రభావశీల చర్చోపచర్చల తో, ఫలితాలను పొందడం ప్రధానం గా ఉండేటట్టు జరగనివ్వండి.

అలాగైతే ప్రభుత్వం ప్రజల కు వారు ఆశించిన సమాధానాల ను ఇవ్వగలుగుతుంది. ఉభయ సభల లో అత్యంత కఠినమైనటువంటి, పదునైనటువంటి ప్రశ్నల ను అడగవలసింది గా గౌరవనీయ పార్లమెంట్ సభ్యుల ను, అన్ని పక్షాల ను నేను కోరుకుంటున్నాను. అయితే, ఆ ప్రశ్నల కు జవాబులు చెప్పడానికి ఒక శాంతియుత వాతావరణం లో ప్రభుత్వాని కి అవకాశాన్ని కూడా ఇవ్వాలి. సత్యం ప్రజల కు అందినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. అది ప్రజల విశ్వాసాన్ని పటిష్ట పరుస్తుంది కూడా. అంతేకాదు, అది అభివృద్ధి వేగాన్ని మెరుగుపరుస్తుంది.

మిత్రులారా, ఈ సమావేశాల కాలం లో ఆంతర్గతంగా చేసిన ఏర్పాటు కిందటి సారి మాదిరి గా లేదు. ప్రతి ఒక్కరు కూర్చొని కలసి పని చేయవచ్చును. ఎందుకు అంటే దాదాపు గా ప్రతి ఒక్కరు టీకా ను వేయించుకోవడమైంది. మీకు అందరికీ మరొక్క మారు ధన్యవాదాల ను తెలియజేస్తున్నాను. మీ గురించి మీరు శ్రద్ధ తీసుకోండంటూ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దేశం ఆశల ను, ఆకాంక్షల ను నెరవేర్చడం కోసం మనమంతా కలసికట్టు గా పని చేద్దాం రండి

## అసహాయ పశువులకు ఆసరాగా ఉన్న రిటైరైన సైనికాధికారిణిని ప్రశంసించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 19:భారతీయ సైన్యం లో మేజర్ హోదా లో పదవీవిరమణ పొందిన రాజస్థాన్ లోని కోట నివాసి ప్రమీల సింహ్ కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఒక లేఖ ను రాశారు. లాక్ డౌన్ అమలైన కాలం లో, మేజర్ ప్రమీల సింహ్ (రిటైర్ డ్) తన తండ్రి శ్రీ శ్యాంవీర్ సింహ్ తో కలసి అసహాయ పశువుల యాతన ను గ్రహించి వాటికి తోడ్పడటానికి ముందుకు వచ్చి వాటి సంరక్షణ బాధ్యత ను స్వీకరించారు. దారి తప్పిపోయి వీధుల లో తిరుగుతున్న పశువుల కు మేజర్ ప్రమీల, ఆమె తండ్రి గారు వారి సొంత డిపాజిట్ ల తో ఆహారాన్ని, చికిత్స ను అందించే ఏర్పాటు చేశారు. మేజర్ ప్రమీల ప్రయాస లు సమాజానికి ఒక ప్రేరణ గా నిలచాయి అంటూ ఆమె ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు.

ప్రధాన మంత్రి ఒక లేఖ లో ఇలా రాశారు.. 'గడచిన సుమారు ఏడాదిన్నర కాలం లో, మనం ఇదివరకు ఎరుగనటువంటి సందర్భాల ను

నైతిక ధైర్యం తో ఎదుర్కొన్నాం. ఇది ఎటువంటి చారిత్రక కాలం అంటే ఈ కాలాన్ని ప్రజలు వారి శేష జీవనం లో మరచిపోలేరు. ఇది మానవులు ఒక్కరికే కష్ట కాలం కాదు కానీ మానవుల తో సన్నిహితం గా జీవిస్తున్నటువంటి అనేక ప్రాణుల కు కూడా కష్ట కాలమే. ఆ తరహా స్థితి లో, దిక్కు లేనటువంటి జంతువుల అవసరాలు, వాటి యాతన ల పట్ల, వాటి సంక్షేమం కోసం మీరు పడ్డ తపన, వ్యక్తిగతం గా మీరు మీ పూర్తి స్థాయి లో చేస్తున్న కృషి ప్రశంసనీయం.'

ఈ కఠిన కాలం లో, మానవ జాతి ని చూసుకొని గర్వపడేటటువంటి అనేకమైన ఉదాహరణలు మన ముందుకు వచ్చాయి అని ప్రధాన మంత్రి తన ఉత్తరం లో రాశారు. మేజర్ ప్రమీల, ఆమె నాన్న గారు వారి కార్యక్రమాల తో సమాజం లో జాగృతి ని వ్యాపింపచేస్తూనే ఉంటారు అనేటటువంటి ఆశాభావాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

అంతక్రితం, మేజర్ ప్రమీల సింహ్ ప్రధాన మంత్రి కి ఒక లేఖ ను రాశారు. ఆ ఉత్తరం లో పశువు ల సంరక్షణ పట్ల శ్రద్ధ తీసుకొనే పని ని లాక్ డౌన్ సందర్భం లో తాను మొదలుపెట్టి ఆ పని ని ఇప్పటికీ ఇంకా కొనసాగిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. పశువు ల నిస్సహాయత, వాటి అవస్థల ను గురించి ఆమె తన ఉత్తరం లో వివరిస్తూ, వాటి కి తోడ్పడటానికి మరింత మంది ప్రజలు ముందుకు రావాలి అంటూ విజ్ఞప్తి చేశారు.

## పోలవరంలో సీఎం జగన్.. ప్రాజెక్ట్ పరిశీలన

అమరావతి, జులై 19:పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా సీఎం వైఎస్ జగన్ పోలవరం చేరుకున్నారు. ముందుగా సీఎం జగన్ ఏరియల్ సర్వే ద్వారా పోలవరం ప్రాజెక్టు పనులను వీక్షించారు. అధికారులతో కలిసి సీఎం జగన్ క్షేత్రస్థాయిలో పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్ట్ పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలిస్తారు. అనంతరం అధికారులతో సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించనున్నారు. గడువులోగా పోలవరం పనులు పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం జగన్‌తో పాటు నీటిపారుదల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు.



## 54 మంది క్రీడాకారులతో కూడిన 88 మంది సభ్యుల భారత బృందం టోక్యోకు చేరిక



న్యూఢిల్లీ, జులై 19:ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి బయల్దేరిన, 54 మంది క్రీడాకారులతో కూడిన 88 మంది సభ్యుల భారత బృందం టోక్యోలోని నరిటా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. కుర్బే నగర ప్రతినిధులు విమానాశ్రయానికి వచ్చి భారత బృందానికి స్వాగతం పలికారు. ఈ బృందానికి శనివారం రాత్రి దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారిక వీడ్కోలు లభించింది. కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్, సహాయ మంత్రి శ్రీ నిశిత్ ప్రమాణిక్ క్రీడాకారులకు వీడ్కోలు పలికారు.

ఈ బృందంలోని క్రీడాకారులు బ్యాడ్మింటన్, విలువిద్య, హాకీ, జుడో, ఈత, వెయిట్ లిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో పోటీ పడతారు. భారత్ నుంచి మొత్తం 127 మంది క్రీడాకారులు టోక్యో ఒలింపిక్స్‌లో పాల్గొంటున్నారు. భారత ఒలింపిక్స్ చరిత్రలో ఇదే అతి పెద్ద బృందం.

టోక్యో ఒలింపిక్స్ మన దేశానికి ఒక చిరస్మరణీయ సందర్భమని, 135 కోట్ల మంది భారతీయుల శుభాకాంక్షలు క్రీడాకారుల వెన్నంటే ఉంటాయని వీడ్కోలు కార్యక్రమంలో శ్రీ అనురాగ్ ఠాకూర్ చెప్పారు. ఈ సువర్ణ అవకాశం దక్కించుకున్న అతి కొద్దిమంది మీరని క్రీడాకారులతో చెప్పిన కేంద్ర మంత్రి, జీవితంలో మరింత ముందుకు దూసుకెళ్లడానికి మార్గం ఏర్పడిందని అన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చెప్పినట్లు, ఒత్తిడికి లోను కాకుండా ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపాలని సూచించారు. క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి ధృడంగా వ్యవహరించాలన్నారు. ఇది మెదడుతో చేసే యుద్ధమని, క్రీడాకారుల మనోస్థైర్యం వారి ఆటతీరులో ప్రతిఫలిస్తుందని శ్రీ ఠాకూర్ అన్నారు.

## పోటీ పడి మోడీకి దండాలు పెడుతున్న జనాలు

న్యూఢిల్లీ, జులై 19:దేశంలో చమురు ధరల పెరుగుదలపై ప్రజలు మండి పడుతున్నారు. లీటరు పెట్రోలు వంద రూపాయలు దాటడంతో వాహనదారుల ఆగ్రహం, అసహం వ్యక్తం చేస్తున్నారు?కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో మోదీ ఫ్లెక్సీ కి ప్రజలు దండం పెడుతున్న ఫోటోలు ఎప్పుడు ఏదో ఒకటి కనిపిస్తూనే ఉంది? #ThankYouModiJiChallenge పేరుతో ఈ ట్రెండ్ నడుస్తోంది ఇప్పుడు.. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా సోషల్ మీడియాలో ఈ ఛాలెంజ్ నడుస్తోందిప్పుడు. అయితే ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరు ఇలా మోదీ ఫోటో దండం పెట్టి తమ నిరసనను సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు.

ఈ ట్రెండ్ ఎలా మొదలైంది అనేది స్పష్టత లేదుగానీ, చాలా మంది ఈ ఛాలెంజ్ పాల్గొంటున్నారు. యూపీఏ పాలనలో మోదీ చేసిన ట్వీట్లను తెరపైకి తెస్తూ.. ఏడేళ్ల పాలనలో ధరల పెంపును ప్రస్తావిస్తూ ఫన్నీ మీమ్స్‌తో మరికొందరు ట్రెండ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ తమ విమర్శలకు ఈ ట్రెండ్‌ను వాడేసుకుంటోంది. ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై చర్చకు ప్రతిపక్ష కాంగ్రెస్ పట్టుబట్టడం చూస్తున్నాం. అయితే కాంగ్రెస్ కొనసాగిస్తున్న ఈ నెగెటివ్ ట్రెండ్‌ను పాజిటివ్‌గా మార్చేచే ప్రయత్నం చేస్తున్నారు మోదీ మద్దతుదారులు. ఇక ఈరోజు పెట్రో ధరల వివరాలు ఇలా ఉన్నాయి.. మొత్తం మెట్రో నగరాల్లో ముంబైలో గరిష్టంగా పెట్రోల్ లీటర్ ధర రూ. 107.83 కాగా, డీజిల్ ధర రూ. 97.45గా ఉంది. హైదరాబాద్ లో లీటర్ పెట్రోల్ ధర రూ. 105.52గా ఉండగా డీజిల్ ధర రూ. 97.96గా ఉంది.

## ప్రధాని మోదీ నోట.. బాహుబలి మాట.. ఎందుకో తెలుసా?

న్యూఢిల్లీ, జులై 19:పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ సందేశమిచ్చారు. ఆయన తన సందేశంలో టాలీవుడ్ సూపర్ డూపర్ హిట్ మూవీ బాహుబలి ప్రస్తావనను తెచ్చారు. 'ఈసారి ప్రత్యక్షంగా సమావేశాలు జరుగుతున్నందున ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యమైన అంశాలపైనే ప్రధాన చర్చ ఉంటుంది. అందరూ వ్యాక్సిన్ తప్పకుండా వేసుకోవాలి. వ్యాక్సిన్ తీసుకుంటే బాహుబలిలా మారవచ్చు. సభలో అర్థవంతమైన, నిర్మాణాత్మకమైన చర్చలు జరగాలి. ప్రతిపక్షాల అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ప్రధాని మోదీ అన్నారు.కాగా సోమవారం ఉ.11 గంటలకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలుత నలుగురు కొత్త ఎంపీలతో స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. వీరిలో ఇటీవల తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికైన వైసీపీ ఎంపీ గురుమూర్తి కూడా ఉన్నారు. కాగా నేటి నుంచి ఆగస్టు 13 వరకు పార్లమెంటు సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో 17 కొత్త బిల్లులతో పాటు 2 ఆర్థిక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

## ముంబయిలో గోడ కూలిన కారణం గా ప్రాణనష్టం వాటిల్లినందుకు సంతాపాన్ని వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 19:ముంబయి లోని చెంబూరు, విక్రోలీ లలో గోడ లు కూలి ప్రాణనష్టం వాటిల్లినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దు:ఖాన్ని వ్యక్తం చేశారు. మృతుల దగ్గరి సంబంధికుల కు 2 లక్షల రూపాయల వంతున , గాయపడ్డ వారికి 50,000 రూపాయల వంతున పరిహారాన్ని ఇవ్వడం జరుగుతుంది అని కూడా ఆయన ప్రకటించారు.

"ముంబయి లోని చెంబూరు, విక్రోలీ లలో గోడలు కూలినందువల్ల ప్రాణనష్టం వాటిల్లినట్లు తెలిసి దు:ఖించాను. ఈ విషాద ఘడియ లో, ఆప్తుల ను కోల్పోయిన కుటుంబాల శోకం లో నేను సైతం పాలుపంచుకొంటున్నాను. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలి అంటూ ఆ ఈశ్వరుడి ని ప్రార్థిస్తున్నాను: ప్రధాన మంత్రి ఏనిజీతీవనిటతీజీఏనీటతి."

ముంబయి లో గోడలు కూలి జరిగిన విషాద ఘటన లలో ప్రాణాల ను కోల్పోయిన వారి దగ్గరి సంబంధికుల కు 2 లక్షల రూపాయల వంతున పిఎమ్ఎన్ఆర్ఎఫ్ నుంచి అందించడం జరుగుతుంది. గాయపడ్డ వారికి 50,000 రూపాయలను ఇవ్వడం జరుగుతుంది." అని తెలిపారు.

## కోకాపేట అవినీతి బయట పడుతుందనే అరెస్టు: కాంగ్రెస్




హైదరాబాద్ , జులై 19:తెలంగాణలో కాంగ్రెస్ నేతల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. కోకాపేట్ భూముల అమ్మకాల్లో అవినీతి జరిగిందంటూ ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. కోకాపేట్ లో పర్యటించేందుకు యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. కోకాపేట భూముల వద్ద కాంగ్రెస్ జెండాలు పాతిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తోపాటు ఇతర నాయకులు పోలీస్ లు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

ప్రభుత్వం తక్కువ ధరలకు టీఆర్ఎస్ నేతలకు, ముఖ్యమంత్రి కేసీఆర్ బినామీలకు విక్రయించి.. వెయ్యి కోట్ల అవినీతికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ క్రమంలోనే ఇవాళ కోకాపేటలో పర్యటనకు పిలుపునిచ్చింది. దీంతో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా పీసీసీ చీఫ్ రేవంత్ సహా వర్కింగ్ ప్రెసిడెంట్లు, ముఖ్య నేతల ఇళ్ల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేసి హౌస్ అరెస్ట్ చేశారు. బయటకు వస్తే అరెస్ట్ చేస్తామని తెలిపారు.

మరోవైపు పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఎంపీ రేవంత్‌రెడ్డిని పార్లమెంట్ సమావేశాలకు వెళ్లకుండా అడ్డుకోవడం హక్కులను కాలరాయడమే అంటూ షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. భూముల అమ్మకాల్లో అవినీతిపై ఫిర్యాదు చేస్తానన్నందుకే రేవంత్‌ను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

## టైలరింగ్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి
### -టైలరింగ్ రాష్ట్ర చైర్మెన్ గాలి తిరుపతి



రాజన్న సిరిసిల్ల, జులై 19: (నేటినిజం ప్రతినిధి): టైలరింగ్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని టైలరింగ్ రాష్ట్ర అసోసియేషన్ చైర్మెన్ గాలి తిరుపతి అన్నారు .సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో టైలర్ల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారోన కష్టకాలంలో పనులు లేక చాలా ఇబ్బంది ఎదుర్కొన్నాను షాప్ కిరాయి కట్టలేక ఇల్లు కిరాయికి కట్టలేక ఇబ్బందులు పడ్డాం ఇకనైనా టైలర్ లను పెట్టుకొని ప్రభుత్వ పథకాలు 50 ఏళ్లు దాటిన వారికి పింఛన్ ఇల్లు లేనివారికి డబల్ బెడ్ రూములు ఇవ్వాలని అలాగే 50వేల రూపాయలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము వేములవాడ అధ్యక్షులు గూడూరి దశరథం అనుమాండ్ల వేణు వాసం భూమేష్ బిభాస్కర్ ,ఖాజానయిమొద్దీన ((టైలర్ పాషా), శ్రీనివాస్, కేశవులు శేఖర్ వీరన్న సత్యం తదితరులు పాల్గొన్నారు

## దుబ్బాకలో జరిగిందే హుజురాబాద్ లో జరుగుతుంది: ఈటల రాజేందర్

హైదరాబాద్ , జులై 19:మాజీ మంత్రి ఈటల రాజేందర్ హుజురాబాద్ పర్యటన రసవత్తరంగా సాగుతోంది. అధికార టీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తన పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. అధికారులు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించడం లేదని వ్యాఖ్యానించారు. తన పాదయాత్రకు అన్ని అనుమతులు తీసుకున్నప్పటికీ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఈటల మండిపడ్డారు. ఓడిపోతామనే భయంతోనే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. తాము మధ్యాహ్న భోజనం కోసం ఓ రైస్ మిల్లులో ఏర్పాట్లు చేసుకుంటుంటే రైస్ మిల్ యజమానులను భయపెట్టి తమ వంట సరుకులను సీజ్ చేశారని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు.

ఇక దళిత బందు పథకం పెట్టడం సంతోషమే అని వ్యాఖ్యానించిన ఈటల దళితులకు ఇస్తామన్న 3 ఎకరాల ఏక్కడా అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల కోసం పథకాలు తీసుకురావద్దు.. రెండేళ్లుగా ఇవ్వని పెన్షన్, రేషన్ కార్డ్ ఇస్తున్నారు. ఫాంహౌస్ లో ఉన్న కేసీఆర్ ను ప్రజల మధ్యకు తీసుకువచ్చినది మనమే అని తెలిపారు. ఇక తనను చంపడానికి జిల్లా మంత్రి కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. హంతక ముఠాతో చేతులు కలిపారని నాకు సమాచారం వచ్చింది. అరె కొడకల్లారా! నన్ను నరహంతకుడు నయిం చంపుతా అంటేనే భయపడలేదు. ఈ చిల్లర ప్రయత్నాలకు ఏనాడూ కూడా భయపడం.. ఉగ్గుపాలతో ఉద్యమాలు చేసిన వాడిని. ఈటల మల్లయ్య కొడుకును, సమ్మన్న తమ్ముణ్ణి ఆనాడే కొట్లడిన వాళ్ళం.. ఆత్మగౌరవం కోసం ఏ స్థాయిలో అయినా కొట్లడతామన్నారు. తన కార్యకర్తలకు అన్నం పెట్టుకోడానికి తెచ్చుకున్న సామానులకు కూడా తాళం వేశారు. భోజన విరామం కోసం బుక్ చేసుకున్న రైస్ మిల్లును సీజ్ చేశారని మండిపడ్డారు. ఓడిపోతామనే భయంతోనే ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నీచమైన సంస్కృతికి ఇలాంటి ఘటనలు నిదర్శనాలని చెప్పారు.



# మౌసం భవన్ ను సందర్శించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 19:కేంద్ర సైన్స్ టెక్నాలజీ, భూ విజ్ఞాన,ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు అణుశక్తి,అంతరిక్ష శాఖల సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్) డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు మౌసంభవన్ ను సందర్శించి భారత వాతావరణ శాఖ ( ఐఎండీ ) ప్రధాన కార్యాలయంలో రుతుపవనాల కదలికలను అధికారులతో సమీక్షించారు, గంటకు పైగా ఐఎండీ లో ఉన్న మంత్రి నైరుతి రుతుపవనాల కదలికలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాటిలైట్, రాడార్ విభాగాలను సందర్శించిన డాక్టర్ జితేంద్ర సింగ్ సమాచార సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు.

ప్రత్యేకమైన ఆధునిక సాంకేతిక పరికరాలతో పాటు దేశం వివిధ ప్రాంతాల్లో ఉన్న 27 రాడార్ కేంద్రాల ద్వారా వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేస్తున్నామని మంత్రికి ఐఎండీ ఉన్నతాధికారులు వివరించారు. రానున్న కొన్ని సంవత్సరాల్లో రాడార్ల సంఖ్య 50కి చేరుతుందని అధికారులు తెలిపారు.

ఇస్రో పంపుతున్న చిత్రాలను విశ్లేషించడం పట్ల మంత్రి ఆసక్తి కనబరిచారు. ఢిల్లీ వాయు నాణ్యతపై తాజా సమాచారాన్ని మంత్రికి అధికారులు వివరించారు.

వాతావరణ పరిస్థితుల విశ్లేషణ క్లిష్టమైన అంశమని పేర్కొన్న డాక్టర్ జితేంద్ర సింగ్ ఖచ్చితమైన సమాచారాన్ని అందించే అంశంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఆకస్మిక వరదలు, తుఫానులు, కుండపోత వర్షాలు లాంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రజలకు సులువుగా అర్థమయ్యేలా సేవలకు రూపకల్పన చేయాలని ఆయన అన్నారు. దీనికోసం ప్రత్యేక యాప్ కు రూపకల్పన చేసి ఆధునిక సాంకేతికతను వినియోగించాలని అన్నారు.

ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాల కాలంలో వర్షపాతం జూన్ నెలలో సాధారణం కంటే 10 శాతం ఎక్కువగా ఉందని, అయితే జూలై నెలలో ఇంతవరకు 26 శాతం లోటు వర్షపాతం నమోదు అయ్యిందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజ మోహపాత్ర మంత్రికి తెలియజేశారు.

వాతావరణ వివరాలను రైతులకు తెలియజేయడానికి వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న మై కిసాన్ పోర్టల్ ద్వారా వారంలో రెండు సార్లు 42 మిలియన్లకు పైగా సంక్షిప్త సమాచారాలను పంపుతున్నామని డాక్టర్ మృత్యుంజ మోహపాత్ర వివరించారు. ప్రపంచంలోనే అత్యంత ఆధునిక ఉరుములు మెరుపులను ముందుగానే తెలుసుకోవడానికి ఆధునిక సూచన వ్యవస్థను కలిగి ఉన్న ఐదు దేశాలలో భారతదేశం ఒకటని మంత్రికి డాక్టర్ మృత్యుంజ మోహపాత్ర వివరించారు.

నదీ పరీవాహక ప్రాంతాల్లో రాడార్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఐఎండీ వరద హెచ్చరికలను జారీ చేస్తుంది, దక్షిణ ఆసియా దేశాలకు కూడా ఈ సమాచారాన్నిఐఎండీ అందిస్తోంది.

# ఐఎఫ్‌ఎఫ్ఐ 52వ ఎడిషన్‌కు ఇండియన్ పనోరమా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

న్యూఢిల్లీ, జులై 19:52 వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) 2021 లో ఇండియన్ పనోరమా కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ)లో ఇండియన్ పనోరమా ఒక ప్రధాన భాగం. ఈ విభాగం కింద సమకాలీన భారతీయ చిత్రాలలో ఉత్తమమైనవి ఎంపిక చేయబడతాయి. ఐఎఫ్ఎఫ్ఐ 52వ ఎడిషన్ 2021 నవంబర్ 20 నుండి 28 వరకు గోవాలో జరుగుతుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ ఆగస్టు 12, 2021. ఆన్‌లైన్ సమర్పించిన దరఖాస్తు హార్డ్ కాపీతో పాటు ఇతర అవసరమైన పత్రాలను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్టు 23, 2021. ఇండియన్ పనోరమా-2021 కేటగిరి కింద ఎంట్రీలను పంపడంలో మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలి. సిబిఎఫ్‌సి యొక్క తేదీ లేదా సమర్పించిన చిత్రం యొక్క విడుదల కార్యక్రమానికి ముందు చివరి 12 నెలల్లో ఉండాలి. అనగా 2020 ఆగస్టు 1 నుండి 2021 జూలై 31 వరకు ఉండాలి. సిబిఎఫ్‌సి ధృవీకరించని మరియు ఈ వ్యవధిలో నిర్మించిన చిత్రాలను కూడా సమర్పించవచ్చు. అన్ని సినిమాలు తప్పనిసరిగా ఇంగ్లీష్ ఉపశీర్షికలను కలిగి ఉండాలి.

భారతీయ చిత్రాల ద్వారా భారతదేశ గొప్ప సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రోత్సహించడానికి 1978లో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో భాగంగా భారతీయ పనోరమాను ప్రవేశపెట్టారు. అప్పటి నుండి భారతీయ పనోరమా ఆ సంవత్సర ఉత్తమ భారతీయ చిత్రాలను ప్రదర్శించడానికి పూర్తిగా అంకితం చేయబడింది.

భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహించిన ఇండియన్ పనోరమా యొక్క లక్ష్యం సినిమా, థిమాటిక్, చలనచిత్ర మరియు నాన్-ఫీచర్ ఫిల్మ్‌లను ఎంపిక చేయడం. నాన్ ఆర్ట్ ద్వారా ఫిల్మ్ ఆర్ట్ ప్రమోషన్ కోసం భారతదేశం మరియు విదేశాలలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ఈ చిత్రాలు ప్రదర్శించబడతాయి. తద్వారా ద్వైపాక్షిక సాంస్కృతిక మార్పిడి మరియు సాంస్కృతిక మార్పిడికి దోహదపడతాయి. భారతదేశంలో ప్రత్యేక భారతీయ పనోరమా ఉత్సవాల క్రింద జరిగిన భారతీయ చలన చిత్ర ప్రదర్శనలు నిర్వహించబడతాయి.

# 19 సార్లు సమావేశం, చర్చకు రానున్న 31 అంశాలు

న్యూఢిల్లీ, జులై 19: పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి సన్నాహంగా ఆదివారం నాడు న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, పార్లమెంటు ఉభయసభల్లో అర్థవంతమైన చర్చ జరగాలని సూచించారు.

పలువురు పార్లమెంటు సభ్యులు విలువలైన సూచనలు చేశారని, వాటిని సమైక్యస్ఫూర్తితో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు

న్యూఢిల్లీ, జులై 19: ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా ప్రజలకు సంబంధించిన సమస్యలను సామరస్య పూరకంగా సభలో ప్రస్తావించాలని, సభలో జరిగే చర్చలపై స్పందించే అవకాశం ప్రభుత్వానికి ఉండాలని ప్రధాని అన్నారు. సభలో అలాంటి సానుకూల వాతావరణం ఉండేలా సహకరించడంలో సభ్యులందరికీ బాధ్యత ఉంటుందన్నారు.

ప్రజా సమస్యలకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితి ప్రజా ప్రతినిధులకు కచ్చితంగా తెలిసే ఉంటుందని, చర్చలో వారు భాగస్వాములు కావడం వల్ల నిర్ణయం తీసుకునే ప్రక్రియ మరింత అర్థవంతమవుతుందని ప్రధాని అన్నారు. పార్లమెంటు సభ్యుల్లో ఎక్కువ మందికి ఇప్పటికే వ్యాక్సినేషన్ పూర్తయిందని, పార్లమెంటులో సభా కార్యకలాపాలను మరింత ఆత్మవిశ్వాసంతో నిర్వహించడానికి ఇది దోహదపడుతుందని అన్నారు.

న్యూఢిల్లీ, జులై 19: పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ప్రధాని అన్నారు. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగి, ఉభయసభలూ తమ విధిని సక్రమంగా నిర్వర్తించగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కోవిడ్-19 మహమ్మారి వైరస్ సంక్షోభంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని సంతాపం ప్రకటించారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, వి. మురళీ ధరన్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

న్యూఢిల్లీ, జులై 19: సమావేశం ప్రారంభంలో మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ఏ అంశంపై అయినా చర్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, వర్షాకాల సమావేశాలను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు.

అన్ని అంశాలపై, సమస్యలపై నిర్మాణాత్మ చర్చ జరిగి తీరాలన్నారు. సోమవారం ( జూలై 19వ తేదీ) నుంచి జరగనున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13వరకూ కొనసాగుతాయని అన్నారు. వర్షాకాల సమావేశాల సందర్భంగా 19 సార్లు పార్లమెంటు సమావేశమవుతుందని, 29 బిల్లులు, రెండు ఆర్థిక అంశాలతోపాటుగా, మొత్తం 31 అంశాలను సభల్లో చేపడతామని కేంద్రమంత్రి జోషి చెప్పారు. గతంలో జారీ చేసిన ఆర్డినెన్సుల స్థానంలో ఆరు బిల్లులను తీసుకువస్తున్నట్టు ఆయన చెప్పారు.

-2021వ సంవత్సరం పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో చేపట్టబోయే బిల్లుల

- శాసన సంబంధ వ్యవహారాలు

-(ట్రిబ్యునల్ సంస్కరణల (హేతుబద్ధీకరణ, సర్వీసు నిబంధనల) బిల్లుశ్రీ, 2021 ?గతంలో జారీ అయిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లు రాబోతోంది.

దివాళా, బ్యాంక్రప్టసీ చట్టం (సవరణ) బిల్లు 2021- (ఆర్డినెన్స్ స్థానంలో).

దేశ రాజధాని పరిధి, పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యతా నిర్వహణా కమిషన్ బిల్లు, 2021 - (ఆర్డినెన్స్ స్థానంలో).

నిత్యావసర రక్షణ సేవల బిల్లు, 2021- (ఆర్డినెన్స్ స్థానంలో).

భారతీయ ఔషధ కేంద్రీయ మండలి (సవరణ బిల్లు, 2021 - (ఆర్డినెన్స్ స్థానంలో).

హోమియోపతి కేంద్రీయ మండలి (సవరణ) బిల్లు, 2021 - (ఆర్డినెన్స్ స్థానంలో).

డి.ఎన్.ఎ. టెక్నాలజీ (ప్రయోజనం, అమలు) నియంత్రణ బిల్లు, 2019.

ఫ్యాక్టరింగ్ నియంత్రణ (నియంత్రణ) బిల్లు, 2020

అసిస్టెడ్ రిప్రొక్టెడ్ టెక్నాలజీ (నియంత్రణ) బిల్లుశ్రీ, 2020.

తల్లిదండ్రులు, వయోవృద్ధ పౌరుల నిర్వహణ, సంక్షేమ (సవరణ) బిల్లు, 2019.

జాతీయ ఆహార సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణా బిల్లు, 2019. ఇది ఇప్పటికే రాజ్యసభ ఆమోదం పొందింది.

మెరైన్ ఎయిడ్స్ టు నావిగేషన్ బిల్లు, 2021. లోక్.సభ ఆమోదం పొందింది.

బాలనేరస్థుల న్యాయం (పిల్లల సంరక్షణ) సవరణ బిల్లు, 2021. లోక్.సభ ఆమోదం పొందింది.

సరోగసీ నిబంధనల (నియంత్రణ) బిల్లు, 2019.

బొగ్గు నిక్షేప ప్రాంతాల (సేకరణ, అభివృద్ధి) సవరణ బిల్లు, 2021.

చార్టర్డ్ అక్కౌంటెంట్ల, కాస్ట్ అండ్ వర్క్స్ అక్కౌంటెంట్ల, కంపెనీ సెక్రెటరీల (సవరణ) బిల్లు, 2021

పరిమిత జవాబ్దారీ భాగస్వామ్యం (సవరణ) బిల్లు, 2021.

కంటోన్మెంట్ బిల్లు, 2021.

ఇండియన్ అంటార్కిటికా బిల్లు, 2021.

కేంద్రీయ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు, 2021.

భారతీయ అటవీ నిర్వహణ సంస్థ నిర్వహణ బిల్లు, 2021.

పెన్షన్ నిధి నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (సవరణ) బిల్లు, 2021.

డిపాజిట్ బీమా, రుణ పూచీ సంస్థ (సవరణ) బిల్లు, 2021.

భారతీయ సముద్ర మత్స్య పరిశ్రమ వ్యవహారాల బిల్లు, 2021.

పెట్రోలియం, మినిరల్స్, పైప్ లైన్స్ (సవరణ) బిల్లు, 2021.

ఇన్లాండ్ వెజల్స్ బిల్లు, 2021.

విద్యుత్ వ్యవహాహాల (సవరణ) బిల్లు, 2021.

వ్యక్తుల అక్రమ రవాణా (నిరోధం, రక్షణ, పునరావాసం) బిల్లు, 2021.

కొబ్బరి అభివృద్ధి బోర్డు (సవరణ) బిల్లు, 2021.

**II-ఆర్థిక సంబంధ వ్యవహారాలు**

2021-21వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అనుబంధన పద్దుల సమర్పణ, పద్దులపై చర్చ, వోటింగ్. సంబంధిత ద్రవ్య వినియోగ బిల్లు ప్రవేశపెట్టడం, పరిశీలన, ఆమోదం పొందడం.

2017-18వ సంవత్సరానికి సంబంధించిన అదనపు పద్దుల సమర్పణ, పద్దులపై చర్చ, వోటింగ్. సంబంధిత ద్రవ్య వినియోగ బిల్లును ప్రవేశపెట్టడం, పరిశీలన, ఆమోదం పొందడం.

అఖిల పక్ష సమావేశానికి 33 రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డి.ఎం.కె., వైఎస్.ఆర్.సి.పి., శివసేన, జనతాదళ్-యు, బిజూ జనతాదళ్, సమాజవాది పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి, అన్నా డి.ఎం.కె., బహుజన సమాజ్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, అకాలీదళ్, రాష్ట్రీయ జనతా దళ్, ఆమ్ ఆద్మీ పార్టీ, సి.పి.ఐ., సి.పి.ఎం, ఇండియన్ యూనియన్ ముస్లిం‌లీగ్, ఎ.జె.ఎస్.యు., ఆర్.ఎల్.పి, ఆర్.ఎస్.పి., ఎం.డి.ఎం.కె., తమిళ మానిల కాంగ్రెస్, కేరళ కాంగ్రెస్, జార్ఖండ్ ముక్తి మోర్చా, ఎం.ఎన్.ఎఫ్., ఆర్.పిఐ., ఎన్.పి.ఎఫ్. పార్టీలతో సహా మొత్తం 33 పార్టీల నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

# హౌస్ అరెస్ట్ పై లోక్ సభ స్పీకర్ కు రేవంత్ ఫిర్యాదు



న్యూఢిల్లీ, జులై 19:తనను అక్రమంగా హౌజ్ అరెస్ట్ చేసి పార్లమెంట్ కు హాజరవ్వకుండా తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారని టీ.పీసీసీ అధ్యక్షుడు, మల్కాజ్ గిరి ఎంపీ రేవంత్ రెడ్డి లోక్ సభ స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. తను పార్లమెంట్ కు వెళ్లాలని ఎంత చెప్పినా అధికారులు వినిపించుకోవటంలో లేదని, తన హక్కులకు భంగం కలిగించిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఫిర్యాదులో కోరారు. మల్కాజ్ గిరి ఎంపీగా, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తను ప్రభుత్వ అవినీతిపై పోరాడుతున్నానని? కోకాపేటలో వేలం వేసిన భూముల్లో అవినీతి జరిగిందని పార్లమెంట్ లో ప్రస్తావించాలనుకున్న తనను ఢిల్లీ రాకుండా అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ.. తనను అరెస్ట్ చేసేందుకు ముందుగా మీ అనుమతి తీసుకోవాలని? కానీ అలా చేయకుండా పోలీసులు చట్టాన్ని అతిక్రమించారన్నారు. వెంటనే అధికారులపై చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. కాగా, హైదరాబాద్ నగర శివారులోని కోకాపేట్ భూముల అమ్మకంలో వెయ్యి కోట్ల అవినీతి జరిగిందని టీ.పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వేలం వేసిన భూముల వద్ద ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆ భూములను సందర్శించాలని ఆపార్టీ నేతలు భావించారు. దీంతో ముందస్తుగా అప్రమత్తమైన పోలీసులు.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని గృహనిర్బంధం చేశారు.

## కాళేశ్వరం వద్ద టూరిజం అభివృద్ధి చేయాలి : ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

న్యూఢిల్లీ, జులై 19: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద మెగా టూరిజం ప్రాజెక్టు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని టీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. లోక్‌సభలో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఎంపీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద కొన్ని సదుపాయాలు కల్పిస్తే టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. కాళేశ్వరం ఆలయం నుంచి లక్ష్మీ బరాజ్ వరకు 22 కిలోమీటర్ల మేర బ్యాక్ వాటర్ ఉంది. ఈ బ్యాక్ వాటర్‌లో వాటర్ ఫ్రంట్ నైట్ లైఫ్, క్రూజ్ బోట్స్, వాటర్ స్పోర్ట్స్, గ్లైడింగ్ సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, కొమురవెల్లి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ మొదలైన ప్రాంతాలు కూడా పర్యటకంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఈ అంశంపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి దృష్టి సారించాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు.

# వింటేజ్ మోటారు వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు చట్టబద్ధత

న్యూఢిల్లీ, జులై 19:పాతకాలపు(వింటేజ్) వాహనాల వారసత్వాన్ని కాపాడడం, ప్రోత్సహించడమే లక్ష్యంగా వింటేజ్ మోటారు వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను చట్టబద్ధం చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పటిదాకా వింటేజ్ వాహనాల రిజిస్ట్రేషన్ను క్రమబద్ధీకరించేలా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ఎటువంటి నియమ నిబంధనలు లేవన్నారు. ఈ కొత్త నిబంధనల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసుకునే వెసులుబాటు ఉండడంతోపాటు

ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయబడిన వాహనాల పాత సంఖ్యను నిలుపుకోవడంతోపాటు తాజా రిజిస్ట్రేషన్ల కోసం వీఏ సిరీస్ (ప్రత్యేక రిజిస్ట్రేషన్ మార్క్) వంటి విశిష్ట లక్షణాలు ఈ కొత్త నిబంధనల్లో ఉన్నాయన్నారు.

భారతదేశంలో వింటేజ్ మోటారు వాహనాల వారసత్వాన్ని కాపాడడం, ప్రోత్సహించడమే లక్ష్యంగా 1989నాటి కేంద్ర మోటారు వాహనాల నిబంధనలను కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ సవరించింది.

**విశిష్ట లక్షణాలు**

గుర్తించదగిన స్థాయిలో ఓవరాలింగ్ చేయబడని యాభై సంవత్సరాల వయసు పైబడిన అన్నిరకాల ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు వింటేజ్ మోటారు వాహనాలనుగా నిర్వచించబడతాయి.

ఇన్స్యూరెన్స్ పాలసీ, ఫీజు, దిగుమతి చేసుకున్న వాహనమైతే ఎంట్రీ బిల్లు, అప్పటికే రిజిస్ట్రేషన్ చేసిన వాహనమైతే పాత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్(ఆర్సీ) తదితర పత్రాలతో కూడిన ఫామ్ 20 ప్రకారం వింటేజ్ వాహనాలను రిజిస్ట్రేషన్ లేదా రీరిజిస్ట్రేషన్ చేయబడుతుంది.

రాష్ట్ర రిజిస్ట్రేషన్ అథారిటీ 60 రోజుల్లో ఫారం 23ఏ ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది.

ఇప్పటికే నమోదు చేసుకున్న వాహనాలు వాటి అసలు రిజిస్ట్రేషన్ మార్కు నిలుపుకోగలవు. అయినప్పటికీ, తాజా రిజిస్ట్రేషన్ కోసం, రిజిస్ట్రేషన్ మార్క్ "చీచీ ఎం జజ ×" గా కేటాయించబడుతుంది, ఇక్కడ ఎం అంటే పాతకాలపు, చీచీ అంటే స్టేట్ కోడ్, జజ రెండు అక్షరాల సిరీస్ మరియు "8" అనేది రాష్ట్ర రిజిస్ట్రేషన్ అథారిటీ 0001 నుండి 9999 వరకు కేటాయించిన సంఖ్య.

నూతన నిబంధనల ప్రకారం కొత్త రిజిస్ట్రేషన్ కోసం ఫీజు రు.20,000, రీ రిజిస్ట్రేషన్ కోసం రూ. 5,000గా నిర్ణయించారు.

వింటేజ్ మోటారు వాహనాలు సాధారణ, వాణిజ్య ప్రయోజనాల కోసం రోడ్లపై నడపబడవు.

## సుదీర్ఘ విరామం తర్వాత.. పట్టాలెక్కిన ప్యాసింజర్ రైళ్లు

హైదరాబాద్ , జులై 19:కరోనా కారణంగా దేశవ్యాప్తంగా నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లు దాదాపు 16 నెలల తర్వాత పట్టాలెక్కాయి. కరోనా సెకండ్ వేవ్‌లో ప్రస్తుతం కరోనా కేసులు తగ్గుముఖం పట్టడంతో 82 ప్రత్యేక రైళ్లను పునరుద్ధరించారు. ఇందులో 16 ఎక్స్ ప్రెస్, 66 ప్యాసింజర్ రైళ్లు ఉన్నాయి. కొత్త నెంబర్లతో అధికారులు వాటిని పట్టాలెక్కించారు అధికారులు. ఉద్యోగులు, విద్యార్థులు, కూలీలు ఇలా చాలామంది రోజూ ప్యాసింజర్ రైళ్లపై ఆధారపడ్డారు. 16 నెలలుగా



వాటిని నిలిపివేయడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాకపోకలకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఎట్టకేలకు ప్యాసింజర్ రైళ్లు అందుబాటులోకి రావడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అందుబాటులోకి వచ్చిన ప్యాసింజర్ రైళ్లలో రాజమండ్రి- విజయవాడ, విజయవాడ-మచిలీపట్నం, నిడదవోలు-నర్సాపూర్, కాచిగూడ-కరీంనగర్, రేణిగుంట-గుంతకల్, గూడూరు-రేణిగుంట, మాచర్ల-విజయవాడ, గుంటూరు-రేపల్లె, గుంటూరు-విజయవాడ, సికింద్రాబాద్-వరంగల్, హైదరాబాద్-కాజీపేట వంటి రైళ్లు ఉన్నాయి

# మోడల్ రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన




జులై 19:రామచంద్రాపురం/సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధిస్తూ అభివృద్ధిలో ముందుకెళ్తుందని శాసన మండలి ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 111 భారతీ నగర్ డివిజన్‌లో మోడల్ రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పాలకుల నిర్లక్ష్యంతో అనేక ఇబ్బందులకు గురయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్ మహానగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

పట్టణ ప్రజలకు రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడానికి ప్రభుత్వం మోడల్ రైతు బజార్లను నిర్మిస్తుందన్నారు. భారతీనగర్, ఆర్సీపురం డివిజన్ ప్రజలకు అన్ని రకాల కూరగాయలు, పండ్లు, నాన్ వెజ్ మార్కెట్ అన్ని ఒకే చోట లభించే విధంగా మోడల్ రైతు బజార్‌ను ఏర్పాటు చేసుకుంటుండటం శుభపరిణామమని తెలిపారు.

సుమారుగా రూ. 3 కోట్ల రూపాయలతో మోడల్ రైతు బజార్ నిర్మించబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ సింధూఆదర్శ్ రెడ్డి, ఆర్సీపురం కార్పొరేటర్ పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్ మూడో విడతకు సర్వం సిద్ధం

న్యూఢిల్లీ: జేఈఈ మెయిన్ మూడో విడత పరీక్షకు సర్వం సిద్ధమయ్యింది. కరోనా కారణంగా వాయిదా పడిన జేఈఈ మెయిన్ ఏప్రిల్ సెషన్ రేపటి నుంచి ప్రారంభం కానుంది.

ఈ పరీక్షను జూలై 20, 22, 25, 27 తేదీల్లో నిర్వహించనున్నారు. పరీక్ష కోసం దేశవ్యాప్తంగా 7,09,519 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీనిని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్నది. మూడో విడత పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

ఏప్రిల్ నెలలో జరగాల్సిన మూడో విడత, మే నెలలో జరగాల్సిన నాలుగో విడత పరీలు కరోనా కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. అయితే దేశంలో కేసులు తక్కువ కావడంతో ఈ పరీక్షలను నిర్వహించడానికి ఎన్‌టీఏ సిద్ధమయ్యింది. ఈ నేపథ్యంలో జేఈఈ మెయిన్ మూడో సెషన్‌ను రేపటి నుంచి నాలుగు రోజులపాటు నిర్వహించనున్నది. విద్యార్థుల సౌకర్యం కోసం పరీక్ష కేంద్రాలను కూడా అధికం చేశారు.

# జలాశయాలకు జలకళ



హైదరాబాద్ , జులై 19:హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ (గండిపేట)లు నీటితో కళకళలాడుతున్నాయి. వారంపదిరోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో వరద పోటెత్తి నిండుకుండల్లా మారాయి. సాధారణంగా వానకాలం ప్రారంభమైన రెండునెలలకు పూర్తిగా నిండేవి. ఈసారి ముందే భారీ వానలు వస్తుండడంతో ఆషాఢంలోనేరెండు చెరువులు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి. హిమాయత్‌సాగర్ పూర్తిగా నిండడంతో ఏ క్షణమైనా గేట్లు తెరిచే అవకాశముంది. దీంతో ఈసీ, మూసీ పరీవాహక ప్రాంతాల వారిని అధికారులు అప్రమత్తం చేశారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిగా నిండేందుకు మరో 5 అడుగుల దూరంలో ఉంది.

## మళ్లీ దంచికొట్టింది

ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఆదివారం గ్రేటర్‌వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ఒకట్రెండు రోజులు తెరిపిచ్చినా మళ్లీ కుండపోతతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. అత్యధికంగాపాతబస్తీ బహదూర్‌పురాలో 5 సెం.మీలు, అత్యల్పంగా తిరుమలగిరి, కాకతీయహిల్స్‌లలో 1 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాగల మూడురోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు.

వర్షాకాలం ఆరంభంలోనే నగర శివారులోని హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జంట జలాశయాలు నిండుకుండలా మారాయి. గతంలో ఎన్నడూలేని విధంగా తొలకరి ఆరంభంలోనే కురిసిన భారీ వర్షాలకు వరదలు పోటెత్తాయి. వరద నీటి ప్రవాహం ఇలానే కొనసాగితే.. ఏ క్షణమైనా హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తి ఈసీ నది ద్వారా మూసీ నదిలోకి నీటిని వదిలేందుకు జలమండలి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఈసీ నది తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.వర్షాకాలం ఆరంభంలోనే వానలు దంచికొడుతుండటంతో జంట జలాశయాలకు వరద నీరు భారీగా వచ్చి చేరుతున్నది. హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఫుల్ ట్యాంకు లెవల్) 1763.50 అడుగులు (2.97 టీఎంసీలు) కాగా, ప్రస్తుత నీటి మట్టం (ఫుల్ ట్యాంకు లెవల్) 1762.25 అడుగులకు చేరింది.

ప్రస్తుతం 1388 క్యూసెక్‌ల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. వరదనీటి ప్రవాహం ఇలానే కొనసాగితే.. మిగిలిన 1.25 ఫీట్ల నీటిమట్టం కూడా అర్ధరాత్రి వరకు చేరే అవకాశం ఉందని జలమండలి అధికారులు పేర్కొంటున్నారు. అయితే మునుపెన్నడూ లేని విధంగా జూలై నెల రెండవ వారంలోనే హిమాయత్‌సాగర్‌లో నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో పూర్తిస్థాయి నీటిమట్టం రాగానే గేట్లు ఎత్తే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో మూసీ పరీవాహక ప్రాంతాలు, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని ఈసీ నది తీర ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించినట్లు కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. గత ఏడాది కూడా భారీ వర్షాల కారణంగా అక్టోబర్‌లో 13 గేట్ల ద్వారా నీటిని వదిలిన విషయం విదితమే.

## స్టోరేజీ రిజర్వాయర్లుగా..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరద కాలువలను క్లియర్ చేయడంతో పాటు సమీప ప్రాంతాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చింది. ఆక్రమణలకు అవకాశం లేకుండా.. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించి సంరక్షించడంతో పాటు జంట జలాశయాలను స్టోరేజీ రిజర్వాయర్లుగా మార్చారు. గతంలో గండిపేట, హిమాయత్‌సాగర్‌ల నుంచి ఓల్డ్‌సిటీకి నీటి సరఫరా చేసేవారు. ప్రస్తుతం వీటిని స్టోరేజీ రిజర్వాయర్లుగా మార్చిన నేపథ్యంలో ప్రత్యేకంగా కృష్ణానీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో హైదరాబాద్ ఎగువ ప్రాంతంలో జంట జలాశయాలు ఉండటం కారణంగా నగరంలో భూగర్భ నీటిమట్టాలు గణనీయంగా వృద్ధి చెందడంతో పాటు అత్యవసర సమయంలో నగర ప్రజల తాగునీటికి హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ రూపంలో ఓ భరోసా దొరికిందని చెప్పవచ్చు. అలాగే ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా వానకాలం ప్రారంభంలోనే హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం చేరుకోవడం ఇదే మొదటిసారని జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్ర వాటా తేల్చాలి : రజత్ కుమార్

హైదరాబాద్ , జులై 19: కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన న్యాయపరమైన వాటాను కేంద్రం తేల్చాలని నీటి పారుదల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ కోరారు. రాష్ట్ర వాటా తేల్చే వరకు 811 టీఎంసీల్లో సగం ఇవ్వాలని పేర్కొన్నారు. కొత్త ప్రాజెక్టుల డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్) కేంద్రానికి ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. దేవాదుల, పాలమూరు, డిండి తదితర ప్రాజెక్టులన్నీ పాతవేనని రజత్ కుమార్ గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల పరిధిపై కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో సోమవారం ఇంజినీర్లు, న్యాయవాదులతో నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ భేటీ అయ్యారు. కేంద్ర జలశక్తి శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌పై అధ్యయనం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాలన, సాంకేతిక, న్యాయపరమైన అంశాలపై కసరత్తు చేస్తున్నట్లు రజత్ కుమార్ వెల్లడించారు.

# ఆదానీ గ్రూప్ సంస్థలపై సెబీ..డీఆర్ఐ దర్యాప్తు..

న్యూఢిల్లీ, జులై 19:ఆదానీ గ్రూప్‌కు చెందిన పలు సంస్థలను సెబీ, డైరెక్టరేట్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు తనిఖీ చేస్తున్నారని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా ఆదానీ గ్రూప్ కంపెనీలు పని చేస్తున్నాయా.. లేదా అన్న అంశాన్ని సెబీ, డీఆర్ఐ దర్యాప్తు చేస్తున్నాయని సోమవారం సభ్యులు అడిగిన రాతపూర్వక ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

అయితే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వీటిపై దర్యాప్తు చేయడం లేదని పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. దేశంలోని స్టాక్ ఎక్స్ఛేంజిల్లో ఆదానీ గ్రూప్‌కు చెందిన ఆరు కంపెనీలు లిస్టెడ్ అయి ఉన్నాయి. రోజువారీ ట్రేడింగ్‌ను బట్టి ఆయా సంస్థల్లో విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పీఐ) కలిగి ఉన్నాయి. అబ్దుల్లా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, క్రెస్టా ఫండ్, ఏపీఎంఎస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సంస్థల నుంచి ఆదానీ గ్రూప్ సంస్థల్లో పెట్టుబడులను జూన్‌లో సెబీ స్తంభింపచేసిందని పంకజ్ చౌదరి వివరణ ఇచ్చారు. తర్వాత నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) కూడా ఆదానీ గ్రూపుల్లో సదరు ఎఫ్‌పీఐల ఖాతాలను స్తంభించచేయలేదని పేర్కొంది.

# బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు ఈ నెల 25న పరీక్ష

హైదరాబాద్ , జులై 19:మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పర్యవేక్షణలో ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్‌ల కోసం ప్రవేశ పరీక్షను ఈ నెల 25న నిర్వహించనున్నట్టు ఆ సంస్థ కార్యదర్శి మల్లయ్య భట్టు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. విద్యార్థులు ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి.

కొవిడ్ నిబంధనల మేరకు తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులు తప్పనిసరిగా మాస్క్ ధరించి పరీక్షా కేంద్రాలకు రావాలని మల్లయ్య భట్టు సూచించారు.

ఈ ప్రవేశపరీక్ష ద్వారా రాష్ట్రంలోని జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల్లో ఇంగ్లీష్ మీడియం జూనియర్ కళాశాలల్లో, మహిళా డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో చేరే అవకాశం ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష కోసం జిల్లా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్‌లో ఏమైనా ఇబ్బందులు వస్తే 040-23326266 నెంబర్‌ను సంప్రదించాలని చెప్పారు.

# టీకా మిస్ అయినా వ్యాక్సినేషన్ సర్టిఫికెట్!

ముంబై, జులై 19:: కొవిన్ పోర్టల్‌లో లోటుపాట్లు బహిర్గతమవుతున్నాయి. కరోనా వ్యాక్సిన్ వేయించుకోని ముంబై విరార్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తికి కొవిన్ ప్లాట్‌ఫాం నుంచి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ వచ్చింది. కొవిన్ యాప్‌లో వ్యాక్సిన్ స్లాట్ బుక్ చేసుకున్న నిలేష్ మేస్త్రీ అనే వ్యక్తి వేరే పనులు ఉండటంతో వ్యాక్సిన్ కేంద్రానికి వెళ్లలేదు. ఇప్పుడు ఏకంగా వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ రావడంతో తనకు వ్యాక్సిన్ వేస్తారో లేదో అని ఆయన భయపడుతున్నాడు. వ్యాక్సిన్ వేయించుకోకుండానే వ్యాక్సినేషన్ సర్టిపికెట్ రావడంతో మేస్త్రీ చార్కోప్ పోలీసులకు ఇదే విషయమై ఫిర్యాదు చేశాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిలేష్ మేస్త్రీ జులై 15న ఖండివలిలోని చవాన్ ఆస్పత్రిలో కొవిన్ యాప్ ద్వారా వ్యాక్సిన్ స్లాట్ బుక్ చేసుకున్నాడు. తాను అపాయింట్‌మెంట్‌ను మిస్ చేసినా ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ జనరేట్ అయిందని మేస్త్రీ వాపోయాడు. ఇక మేస్త్రి అసలు ఆస్పత్రికే వెళ్లలేదని, అయినా వ్యాక్సిన్ సర్టిఫికెట్‌పై అతడి వివరాలు ఎలా వచ్చాయని ఎంఎన్ఎస్ కార్యకర్త దినేష్ సాల్వి ప్రశ్నించారు. దీనిపై బాధితుడితో ఆయన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు.

# కొత్త టెక్నాలజీ ఖచ్చితంగా సమస్యలు సృష్టిస్తుంది: నితీష్ కుమార్



పాట్నా, జులై 19:: కొత్త టెక్నాలజీ ఖచ్చితంగా సమస్యలను సృష్టిస్తుందని, ఈ విషయాన్ని తాను ఎప్పటి నుంచో చెబుతున్నానని బీహార్ సీఎం నితీష్ కుమార్ అన్నారు. పలువురు ప్రముఖుల మొబైల్ ఫోన్లు హ్యాక్ అయ్యాయన్న 'పెగాసస్ ప్రాజెక్ట్' నివేదికపై సోమవారం ఆయన స్పందించారు. ఇలాంటి కొత్త సాంకేతికతలు ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ ప్రజలు కూడా వాటిని దుర్వినియోగం చేసే అవకాశమున్నదని తెలిపారు. సోషల్ మీడియా ప్రజలపై చాలా ప్రభావం చూపుతున్న విషయాన్ని నితీశ్ కుమార్ గుర్తు చేశారు. ఇలాంటి అంశాలను మనం పరిశీలించాలని ఆయన వ్యాఖ్యానించారు.

వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న నిరసనలపై సీఎం నితీశ్ కుమార్ స్పందించారు. ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కు ఉన్నదని అన్నారు. అయితే చర్చల ద్వారా రైతులను ఒప్పించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రైతులతో చర్చలు జరిపిన సంగతిని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎవరికీ వ్యతిరేకంగా లేవని అన్నారు. అయితే రైతులకు భావోద్వేగాలు ఉన్నాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వం వారితో మళ్ళీ చర్చలు జరుపాలని నితీష్ కుమార్ సూచించారు.

# సీసీ కెమెరాలతో నేరాల అదుపు



యాదాద్రి భువనగిరి, జులై 19:: కేసుల పురోగతితో పాటు నేర రహిత గ్రామాలుగా మార్చడానికి సీసీ కెమెరాలు దోహదంపడతాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను రాచకొండ సీపీ మహేష్ భగవత్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. యాక్సిడెంట్స్, హత్యలు, అనుమానాస్పద కేసులలో సీసీ కెమెరాలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# పోలవరంపై ఉన్న శ్రద్ధ.. నిర్వాసితులపై లేదు: జగన్ పై సోము ఫైర్

అమరావతి, జులై 19:పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతవాసులపై సీఎంకు ఏ మాత్రం శ్రద్ధ లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు. సీఎం జగన్ పోలవరం పర్యటన కేవలం ఓట్ల కోసమే అని విమర్శించారు. సీఎం పోలవరం షెడ్యూల్ చూస్తే.. దేనికో అర్థమవుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టుపైన ఉన్న శ్రద్ధ, ఆ ప్రాజెక్టు కట్టడానికి తమ సర్వస్వాన్ని వదులుకున్న ముంపు ప్రాంతా వాసులపై లేదని ఆరోపించారు. సీఎం ధోరణిని బీజేపీ సహించదన్నారు. పోలవరం పర్యటనలో సీఎం కొంత సమయం అయినా పునరావాస ప్రాంతాలలో పర్యటించి, వారు పడుతున్న అనేక అవస్థలను ప్రత్యక్షంగా చూడాలన్నారు. వారి పరిస్థితిపై అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజకీయ నిరుద్యోగులపై వున్న ఆసక్తి.. యువతపై లేదా..?: పవన్ కళ్యాణ్..

అమరావతి, జులై 19:ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాబ్ క్యాలెండర్ కి వ్యతిరేకంగా నిరసనల బాట పట్టారు నిరుద్యోగులు. జాబ్ క్యాలెండర్ విడుదలపై ప్రభుత్వం పై ప్రతిపక్షాలు కూడా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. తాజాగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా గళం విప్పారు. నిరుద్యోగుల ఆందోళనకు అండగా ఉంటామని ప్రకటించారు.. పవన్‌ను కలిసిన నిరుద్యోగ యువత వారి ఆవేదనకు ఆయనకు తెలియజేశారు.. దీంతో, ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతోంది జనసేన పార్టీ.. రేపు ఏపీలోని అన్ని ఎంప్లాయిమెంట్ ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జనసైనికులకు పిలుపునిస్త ఓ వీడియో విడుదల చేశారు పవన్ కళ్యాణ్.

రాజకీయ నిరుద్యోగుల కోసం లేని పదవులు సృష్టించారు.. కానీ, ఆ చొరవ, ఆసక్తి నిరుద్యోగులపై లేదని మండిపడ్డారు వీడియోలో మండిపడ్డారు పవన్ కళ్యాణ్. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగుల బాధ కలచివేస్తోందన్న ఆయన.. 151 మంది ఎమ్మెల్యేలతో ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 30 లక్షల మంది సపోర్టు కారణం అన్నారు.. 2.50 లక్షల ఉద్యోగాలు ఇస్తామని 10 వేల ఉద్యోగాలతో.. జాబ్ క్యాలెండర్‌లో పెట్టారని.. ఇది నిరుద్యోగులను నయవంచన చేయటమేనని మండిపడ్డారు.. ఇక, పోలీసు శాఖలో వేల పోస్టులు ఉంటే జాబ్ క్యాలెండర్‌లో వందల పోస్టులే పెట్టారని ఆవేదన వ్యక్తం చేసిన పవన్.. డీఎస్సీ ఊసే లేదన్నారు.. నిరుద్యోగులకు జనసేన అండగా ఉంటుంది, రేపు అన్ని జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇస్తామని.. జనసైనికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# హుజూరాబాద్‌లో దళిత బంధు సంబురాలు



కరీంనగర్ జులై 19(నేటినిజం ప్రతినిధి): సీఎం కేసీఆర్ దళిత బంధు ప్రకటించి హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఎంపిక చేయటంపట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. హుజూరాబాద్‌లో జరిగిన సంబురాల్లో మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో దళితులు, టీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. ఇల్లందకుంటలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీ అధ్యక్షురాలు విజయ తదితరులు పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ కోర్టు చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటాని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

# ఏపీ ఫైబర్ నెట్ అవినీతి నిరూపిస్తారా?: వైసీపీకి పట్టాభి సవాల్

అమరావతి, జులై 19:ఏపీ ఫైబర్ నెట్‌లో అవినీతి జరిగిందని ఆధారాలతో సహా నిరూపించాలని టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి సవాల్ విసిరారు.

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఎమ్మెల్సీ లోకేశ్‌ని జైలుకు పంపుతామని వైసీపీ నేతలు పిచ్చికూతలు కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చేతిలో పకోడి పేపర్, అవినీతి ఛానల్ ఉన్నాయి కదా అని నోళ్లకు పని చెప్పడం కాదని విమర్శించారు.

వైసీపీ నేతలకు నిజంగా దమ్ము, ధైర్యముంటే, ఏపీ ఫైబర్ నెట్‌లో అవినీతి జరిగిందని ఆధారాలతో సహా నిరూపించే సత్తా ఉంటే, తనతో బహిరంగచర్చకు రావాలని పట్టాబి సవాల్ విసిరారు. రూ.149కే కేబుల్, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యాలను చంద్రబాబు అందిస్తే, సీఎం జగన్ దాన్ని రూ.300లకు పెంచారని మండిపడ్డారు. సీఎం జగన్ ఈ రెండేళ్లలో చేసిన అవినీతి, దోపిడీకి ఆయన్ని లక్షసార్లు జైలుకు పంపాలని పట్టాబి పేర్కొన్నారు.

# ఢిల్లీలో రూ.47 వేల దిగువకు బంగారం

న్యూఢిల్లీ, జులై 19: దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర రూ.47 వేల దిగువకు చేరింది. ఇవాళ ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.126 తగ్గి రూ.46,967కు దిగివచ్చింది. క్రితం ట్రేడ్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.47,093 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా విలువైన లోహాల ధరలు స్వల్పంగా తగ్గడమే ఇవాళ దేశీయంగా బంగారం ధరలు తగ్గడానికి కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ నిపుణులు తెలిపారు.

అదేవిధంగా వెండి ధరలు కూడా ఢిల్లీలో ఇవాళ స్వల్పంగా తగ్గాయి. కిలో వెండి ధర రూ.97 తగ్గి రూ.66,856కు చేరింది. క్రితం ట్రేడ్‌లో కిలో వెండి ధర రూ.66,953 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లలో ఔన్స్ బంగారం ధర 1,805 అమెరికన్ డాలర్‌లు, ఔన్స్ వెండి ధర 25.39 అమెరికన్ డాలర్‌లు పలికింది.

# ఉత్తరాఖండ్‌లో మరోవారం కర్ఫ్యూ పొడగింపు..

డెహ్రాడూన్ , జులై 19 ఉత్తరాఖండ్ ప్రభుత్వం సోమవారం రాష్ట్రంలో కొనసాగుతున్న కరోనా కర్ఫ్యూను మరోవారం పొడగించింది.

ఈ సందర్భంగా పలు మినహాయింపులు ఇచ్చింది. రాష్ట్రంలో ఒకచోటు నుంచి మరో ప్రాంతానికి ప్రయాణించేందుకు ప్రజలు ఇకపై కొవిడ్ నెగెటివ్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదని కేబినెట్ మంత్రి సుబోధ్ ఉనియల్ పేర్కొన్నారు. ఇంతకు ముందు రాష్ట్రంలోని మైదాన ప్రాంతాల నుంచి.. కొండ ప్రాంత జిల్లాలకు వెళ్లేందుకు ప్రజలు నెగెటివ్ రిపోర్ట్ తప్పనిసరి చేసింది. దుకాణాలు, వ్యాపార సంస్థలు వారంలో ఆరు రోజులు ఉదయం 8 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరుచుకోవచ్చని చెప్పింది. అలాగే మంగళవారం నుంచి ఉదయం 8 నుంచి సాయంత్రం 7 గంటల వరకు 50శాతం సామర్థ్యంతో వాటర్ పార్కులను సైతం ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చింది.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ 60 వ జన్మదిన వేడుకలు




రాజన్న సిరిసిల్ల, జులై 17: (నేటినిజం ప్రతినిధి): బిజెపి రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ 60వ పుట్టినరోజు వేడుకలను సోమవారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.బిజెపి జిల్లా ,మండల పట్టణ నాయకులు కార్యకర్త లో ప్రతాప రామకృష్ణ నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు .అలాగే పట్టణంలోని రాజన్న ఆలయం ముందు,అంబేద్కర్ చౌరస్తా,కోరుట్ల బస్టాండ్,తిప్పాపూర్ లో బీజేపీ జిల్లా అధ్యక్షునికి ప్రతాప రామకృష్ణ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు . కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు . అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో ఓనమాలు నేర్చుకున్న సామాన్య కార్యకర్తగా ప్రస్థానాన్ని కొనసాగించి అంచెలంచెలుగా బిజెపి రాష్ట్రనాయకుడు తోపాటు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. ఒళ్లంతా కాషాయన్ని నింపుకొని కార్యకర్తలు ఊపిరిగా, సామాన్య కార్యకర్త ప్రాబ్లం అయితే తన ప్రాబ్లంగా భావించే నాయకుడు ప్రతాప రామకృష్ణ అని, అలాంటి మహా మనిషిని జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ప్రతిపక్షాల గుండెల్లో రైళు పరిగెత్తిస్తున్న ప్రతాప రామకృష్ణ నాయకత్వంలో 2023లో రాజన్న సిరిసిల్లలో బీజేపీ బీజేపీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు , దానికి ప్రతి కార్యకర్త నరేంద్ర మోడీని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదర్శంగా తీసుకుని నాయకత్వంలో క్రియాశీలకంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ ఎంపీపీ బండ్ల మల్లేశం యాదవ్ ,బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ , బిజెపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, కౌన్సిలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్,బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి శ్రీనివాస్ ,బీజేపీ అధికార ప్రతినిధి గోపు బాల్ రాజు,బిజెపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ ఇంధన స్టేషన్లలో ఐసిఐసిఐ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ ద్వారా ఇంధనం

హైదరాబాద్ , జులై 19:ఇండియన్ ఆయిల్ మెరుగైన కాంటాక్ట్‌లెస్ నగదు రహిత ఇంధనం నింపుకునే వీలును అందిస్తుంది. ఇండియన్ ఆయిల్ , ఐసిఐసిఐ బ్యాంక్ సంయుక్తంగా. ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులు ఇప్పుడు ఇండియన్ ఆయిల్ యొక్క ఇంధన స్టేషన్లలో పూర్తి డిజిటలైజ్డ్ అనుభవాన్ని పొందవచ్చు, ఈ సదుపాయం వల్ల వినియోగదారుకు వేచి ఉండే సమయాన్ని తగ్గిస్తుంది. ఈ వ్యవస్థ ఇండియన్ ఆయిల్ యొక్క ఆటోమేషన్ సిస్టమ్‌తో అనుసంధానించబడి ఉంది, ఇది ఇంధన ప్రక్రియలో ఏదైనా మాన్యువల్ జోక్యాన్ని తొలగిస్తుంది. ఈ విధానంతో ఐసిఐసిఐ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ ద్వారా పెట్రోల్, డీజిల్చ, సెర్వో చెల్లించడానికి అనుమతిస్తుంది. ఈ ప్రకియ మొదటి దశలో, భారతదేశం అంతటా 3000 ఇండియన్ ఆయిల్ రిటైల్ అవుట్లెట్లు ఉన్నాయి. ఈ కస్టమర్ సమర్పణను ప్రారంభించిన ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ, "ఇండియన్ ఆయిల్ ఐసిఐసిఐ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ చెల్లింపులు ప్రారంభించడం డిజిటల్ ఇండియా యొక్క ఆకాంక్షలను బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన లీపు. కస్టమర్లకు అనుభవాన్ని ఇస్తుంది. ఈ రోల్ అవుట్ ద్వారా, ఐసిఐసిఐ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులు ఇండియన్ ఆయిల్ యొక్క ఇంధన స్టేషన్లలో పూర్తిగా డిజిటలైజ్డ్ అనుభవాన్ని పొందవచ్చు. ఈ విధానం ఇండియన్ ఆయిల్ ఆటోమేషన్ సిస్టమ్‌తో అనుసంధానించబడింది, ఇండియన్ ఆయిల్ రిటైల్ అవుట్‌లెట్స్‌లో ఐసిఐసిఐ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ ద్వారా పెట్రోల్, డీజిల్ లేదా సెర్వో కందెనలు సేకరించేటప్పుడు మాన్యువల్ జోక్యాన్ని తొలగిస్తుంది. దేశీయంగా అభివృద్ధి చెందిన ఫాస్టాగ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభావితం చేస్తున్నందున ఈ భాగస్వామ్యం ఆత్మనీర్భర్ భారత్ పట్ల మన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందని శ్రీకాంత్ మాధవ్ తెలపారు.

ఈ సదుపాయాన్ని పొందడానికి, వినియోగదారులు కస్టమర్ అటెండర్‌కు తెలియజేయాలి, అప్పుడు వారు వాహనం యొక్క ఫాస్ట్ ట్యాగ్ , కార్ నంబర్‌ప్లేట్‌ను స్కాన్ చేస్తారు. లావాదేవీని ధృవీకరించడానికి కస్టమర్ ఓటిపి ద్వారా ధృవీకరించాలి. పిఓఎస్ యంత్రంలో ఓటిపి నమోదు చేసినప్పుడు లావాదేవీ పూర్తవుతుంది. ని?ర్వహకులు విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.